# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

మంగళవారం 21, నవంబర్ 2023 | 16 పేజీలు




9వ పేజీలో...

## వైకుంఠ ఏకాదశి గోడపత్రికలు ఆవిష్కరణ

- ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల

- డిసెంబర్ 13వ తేదీ నుండి జనవరి 02 ఉత్సవాలు



16వ పేజీలో...

## మధిరలో నేడు సిఎం ప్రజా ఆశీర్వాద సభ

-విజయవంతం చేయాలని నామా, లింగాల, కొండబాల పిలుపు



## 22న హోమ్ ఓటింగ్ ప్రక్రియ చేపట్టాలి

-పినపాక నియోజకవర్గం ఆర్వో, భద్రాచలం పీవో ప్రతీక్‌జైన్

16వ పేజీలో...



## బీఆర్ఎస్‌లో కొనసాగలేం.. మమ్మల్ని వదిలేయండి

కారు దిగిన పీఏసీఎస్ ఛైర్మెన్ కృష్ణ, సర్పంచ్, వార్డు సభ్యులు

షాడో వైఖరితోనే చేజారుతున్న బీఆర్ఎస్ ముఖ్యనేతలు, కార్యకర్తలు

2లో...




# బీఆర్ఎస్‌లో కొనసాగలేం... మమ్మల్ని వదిలేయండి

-కారు దిగిన పీఏసీఎస్ ఛైర్మెన్ కృష్ణ, సర్పంచ్, వార్డు సభ్యులు

-షాడో వైఖరితోనే చేజారుతున్న బీఆర్ఎస్ ముఖ్యనేతలు, కార్యకర్తలు

-సంక్షేమ పథకాల విషయంలో అన్యాయం జరిగిందంటూ ఆవేదన

-కాంగ్రెస్‌కే మా మద్దతంటూ తెగేసి చెప్పిన బొజ్జాయిగూడెం ఓటర్లు

-ఫలించని ఎమ్మెల్యే హరిప్రియ బుజ్జగింపులు

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ఇల్లెందు బీఆర్ఎస్‌కు షాక్‌ల మీద షాకులు తగులుతున్నాయి..నియోజకవర్గంలో అసమ్మతి నేతలంతా కాంగ్రెస్ గూటికి ఇప్పటికే చేరిన విషయం విధితమే..ఇదే తరహాలో నేడు పీఏసీఎస్ ఛైర్మెన్ మెట్ల కృష్ణతో పాటు బొజ్జాయిగూడెం సర్పంచ్ చీమల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ చీమల శిరోమణితో పాటు వార్డు సభ్యులంతా కాంగ్రెస్‌కు జైకొట్టారు. దీంతో ఇల్లెందు బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లేనని సొంతపార్టీ నేతలు పేర్కొంటున్నారు. ఇల్లెందు బీఆర్ఎస్ రోజురోజుకు పలుచన పడుతుందని ఎన్నికల నాటికి కారు పార్టీకి చెందిన ముఖ్యనేతలంతా అసమ్మతి నేతలతో పాటు బొజ్జాయిగూడెం బాటలో వెళ్లాలనే మంతనాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. కేవలం షాడో చేష్టలతోనే తామంతా పార్టీని వీడుతున్నామనే వాదనలను నాయకులు వినిపిస్తున్నారు. పార్టీలో తమకు సరైన గౌరవం ఇవ్వడం లేదని తమగోడును వినిపించేందుకు వెళ్తున్న సమయంలో తామెవ్వరో తెలియదనే విధంగా గంటలకొద్ది వేచిఉండేలా వ్యవహరిస్తున్న తీరు తమను ఎంతగానో భాదించాయని పేర్కొంటున్నారు. వాస్తవానికి బొజ్జాయిగూడెం పంచాయతీ మొత్తం ఒకే తాటిపై ఉండటం గమనార్హం. గత కొద్దిరోజుల క్రితమే పీఏసీఎస్ ఛైర్మెన్ మెట్ల కృష్ణ ఖమ్మంలో తుమ్మల సమక్షంలో పార్టీ కండువాకప్పుకున్నప్పటికీ ఎమ్మెల్యే బుజ్జగింపులతో ఇంతకాలం స్థబ్దతగా ఉన్న కృష్ణ షాడో తీరు మారకపోవడం ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకత వల్ల తిరిగి కాంగ్రెస్ గూటికి చేరినట్లు పేర్కొన్నారు. గడిచిన పదేళ్లుగా బీఆర్ఎస్ పార్టీకి బలోపేతానికి ఎంతో కృషి చేశామని ఐనప్పటికీ తమ పంచాయతీ ప్రజలకు సంక్షేమ పథకాల విషయంలో తీవ్ర అన్యాయం



జరిగిందన్నారు. తమ పంచాయతీ ప్రజలందరం ఒకే తాటిపై ఒకే నిర్ణయం మేరకు ముందుకు సాగుతున్నామని మొత్తం 3400కుపై ఓటర్లున్నారని అందరం ఒకే నిర్ణయం మేరకు ఓటు వేస్తామన్నారు. తాము బీఆర్ఎస్‌లో కొనసాగలేకపోతున్నామని అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. ఏది ఏమైనా ఇల్లెందు నియోజకవర్గంలో రోజురోజుకు బీఆర్ ఎస్ గెలుపు కష్టతరంగా మారడంతో పాటు జనాల్లో సైతం కాంగ్రెస్ గెలుపు ఖాయమనే మాటలు వినిపిస్తుండటంతో కారు పంఛరు కాయమని సొంతపార్టీ నేతలే వాపోతుండటం గమనార్హం.

### బీఆర్ఎస్‌పై నమ్మకం లేకనే కాంగ్రెస్‌లోకి

గడిచిన తొమ్మిదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదని కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే న్యాయం జరుగుతుందని భావించి ఇల్లెందు నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను గెలిపించేందుకు పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ నేత మువ్వా విజయ్‌బాబు అన్నారు. సోమవారం ఇల్లెందుకు వచ్చిన ఆయన కాంగ్రెస్‌లో చేరిన నాయకులకు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, ఎంపీపీ చీమల నాగరత్నమ్మలతో కలిసి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. బీఆంఎస్‌కు ఓట్ల రూంలో బుద్ధిచెప్పి ఇంటికి పంపించేందుకు గ్రామాలు, పట్టణాలు సమయత్తమవుతున్నాయని అన్నారు. ఇల్లెందు బీఆర్ఎస్ పార్టీలో ఉండలేక ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు ప్రజలకు అందకపోవడం వల్లే ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కారుదిగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పులిసైదులు, జాని, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జానీ ఉన్నారు.

### ఆమ్‌బజార్ వాసులంతా కాంగ్రెస్ గూటికే..?

పట్టణంలోని ప్రధాన వ్యాపార కేంద్రమైన ఆమ్‌బజార్‌కు చెందిన వైశ్యులు, మార్వాడీలు సైతం కాంగ్రెస్ కండువాలు కప్పుకునేందుకు సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. గతంలో ఏ ఎమ్మెల్యే కూడా తమను ఇంత ఇబ్బందులకు గురిచేయలేదని ఆ ఇబ్బందులు



భవిష్యత్తులో రాకూడదనే ఉద్దేశ్యంతోనే బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌లో చేరేందుకు నిశ్చయించుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ విషయమై వారంతా సమావేశాన్ని సైతం ఏర్పాటు చేసుకుని ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. నేడో రేపో ఆబ్‌బజార్ రూపంలో బీఆర్ఎస్‌లో మరో బాంబు పేలనుందనే సమాచారం సైతం ఆ పార్టీ నేతలకు తెలిసి ఏంచేయాలో తెలియక తలలుపట్టుకుంటున్నట్లు ఆ పార్టీకి చెందిన కొందరు నేతలు మాట్లాడుకుంటుండటం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ఏది ఏమైనా ఇలా రోజుకో రూపంలో కారు ఖాళీ అవుతుండటం ఆ పార్టీ అభ్యర్థి గెలుపుపై అవకాశాలు పూర్తిగా సన్నగిల్లుతున్నాయనే చెప్పొచ్చు.

### ఫలించని ఎమ్మెల్యే హరిప్రియ బుజ్జగింపులు..

పీఏసీఎస్ ఛైర్మెన్ మెట్ల కృష్ణ, బొజ్జాయి గూడెం సర్పంచ్ చీమల వెంకటేశ్వర్లు, ఇతర ప్రజాప్రతనిధులు, ప్రజలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాణోతు హరిప్రియ, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ దిండిగాల రాజేందర్, తెబొగకాసం ఉపాధ్యక్షులు ఎస్.రంగనాథ్, హరిసింగ్ తదితర నాయకులు నేరుగా గ్రామానికి వెళ్లారు. అక్కడ పీఏసీఎస్ ఛైర్మెన్ మెట్ల కృష్ణ, గ్రామస్థులతో పార్టీని వీడొద్దని ఈ పంచాయతీని ఎంతో అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే వివరించారు. ఉన్న ఐదేళ్లలో రెండేళ్లు కరోనాతోనే సరిపోయిందని ఐనప్పటికీ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ఎంతో క్లిష్టమైన ఈ పరిస్థితుల్లో పార్టీని వీడొద్దని ఎమ్మెల్యే వేడుకొన్నారు. పార్టీ పరంగా ఏమైనా ఇబ్బందులు ఉంటే కూర్చొని మాట్లాడు కుందామని పేర్కొన్నప్పటికీ తాము కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు నిర్ణయించుకున్న విషయాన్ని చెప్పకనే చెబుతుండటంతో సుమారు మూడు గంటలకు పైగా బుజ్జగింపులు జరిగినప్పటికీ వారి నిర్ణయంలో మాత్రం ఎటువంటి మార్పు రాలేదు. అక్కడి నుంచి ఎమ్మెల్యే వెనుదిరిగిన వెంటనే అందరూ కలసి మండలంలోని ఎస్ఎస్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం చెప్పుకోదగ్గ విషయం.

# ఎస్కేప్ గేటు ఊడి వరద ప్రభావం

దెబ్బతిన్న 200ల ఎకరాల పంటలు





**మునగాల, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సాగర్ ఎడమ కాలువ 113వ కిలోమీటర్ వద్ద ఎస్కేప్ గేటు ఆదివారం రాత్రి ఊడిన సంఘటన చోటుచేసుకుంది. రైతులు తెలిపిన వివరాల ప్రకారం మరమ్మత్తులకు గురైన షెట్టర్ ఇటీవల కాలంలో పనులు చేపడుతున్నక్రమంలో ఒక్కసారిగా సాగర్ నీళ్ళు విడుదల చేయబడడంతో ఎస్కేప్ గేటు నీటి ప్రవాహానికి ఒక్కసారిగా ఊడిపోవడం జరిగింది. దీంతో తూము ద్వారా భారీ వరద ప్రవాహం వరి కోసే పంటలపై పడడంతో రైతులు దుఃఖ స్థావరంలో మునిగారు. స్థానిక రైతులు మునగాల మండల పరిధి చిలుకూరి మండలాల రైతులు 200 ఎకరాల పంట పొలాలు దెబ్బతిన్నాయని అన్నారు. ముఖ్యంగా మండలం కేంద్రంలోని 10 మంది రైతుల 70 ఎకరాల పొలం పూర్తిగా ఇబ్బందికి గురైందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అధికారులు సంఘటన స్థలానికి హుటాహుటిన వచ్చి నీటిని నిలుపుదల చేయడంతో



పాటు నూతన గేటు తెప్పించి ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు చేపట్టడం జరిగింది. అప్పటికే మండల కేంద్రానికి చెందిన రైతులు సిరికొండ యాదగిరి, రాజేష్, శివరావు, వెంకటేశ్వర్లు, గురవయ్య, కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, అప్పిరెడ్డి, శ్రీనివాసరెడ్డిల సుమారు 70 ఎకరాల వరిపంట నష్టం వాటిల్లిందని అన్నారు. తీరా పంట పొలాల్లో ఖరీఫ్ కోతలు కోసే సమయంలో ఒక్కసారిగా షెట్టర్ కొట్టుకుపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన స్థలాన్ని ఎన్ఎస్‌పీ అధికారి సీ.రమేష్, సత్యనారాయణ, రఘు, తదితరులు హాజరై పనులు చేపట్టారు

# కరెంటు కావాలా? కాంగ్రెస్ కావాలా?

-ప్రజల పక్షాన నిలిచే ముఖ్యమంత్రి కేసీఆర్‌కే పట్టం కట్టండి

-బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**వలిగొండ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి కరెంటు కావాలా? కాంగ్రెస్ కావాలా? ఆగమాగం కాకుండా ఆలోచించి అభివృద్ధి పరిచే, ప్రజల పక్షానా నిలిచిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్‌కే పట్టం కట్టండని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా సోమవారం వలిగొండ పట్టణంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడిన తరువాత 9 సంవత్సరకాలంలో ఎంత అభివృద్ధి సాధించామో, ఎన్ని కరెంటు కష్టాలు ఉండేనో అర్థం చేసుకొని ఓటు వేయాలని అన్నారు. కాంగ్రెసోల్లు ఒక్కసారి అవకాశం ఇవ్వండని ప్రజలను వేడుకుంటున్నారు. కానీ 11 పర్యాయాలు 55 సంవత్సరాలు అవకాశమిస్తే ఏమిచేశారో నిరూపించాలని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అయిన తరువాత 2వేలు పెన్షన్ ఇచ్చి ఆదుకుంటున్నారని, అమ్మకు అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్థానంటే ప్రజలు నమ్ముతారా అని అన్నారు. భువనగిరిలో పైళ్ల శేఖర్ రెడ్డిని మరోసారి గెలిపించాలని, ఇంత మంచి ఎమ్మెల్యే ఎవ్వరు లేరని అన్నారు. అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత ఎన్నికల్లో పైళ్ళ శేఖర్‌రెడ్డికి తక్కువ ఓటు వేశారని, గాడిదకు గడ్డి వేసి ఆవుకు పాలు పిండితే పాలు ఇస్తుందా అని, శేఖర్‌రెడ్డికి ఓటు వేస్తే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఇంటివద్దనే ఓటింగ్ సౌకర్యం

జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** 80 సంవత్సరములు పైబడిన, కదలేని స్థితిలో ఉన్న దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ద్వారా ఇంటి వద్దనే(హోం ఓటింగ్ సౌకర్యం) కల్పిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్.వి.కర్ణన్ తెలిపారు. హోం ఓటింగ్ ద్వారా ఓటు వినియోగించు కుంటున్న విధానంను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి. కర్ణన్, సాధారణ ఎన్నికల పరిశీలకులు అవినాష్ చంపావత్‌తో కలిసి న ో వ ు ఎ ా ం ౕ ం పరిశీలించారు.నల్లగొండ పట్టణంలోని పెద్ద బండకాలనీలో హోమ్ ఓటింగ్ ద్వారా ఓటింగ్ నిర్వహిస్తున్న విధానం గురించి పోస్టల్ బ్యాలెట్ ను, వారి పేర్లను, గుర్తులను పరిశీలించారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ కనగల్ మండలం ఎస్.లింగోటం (శేరిలింగోటం) గ్రామంలో అంగవైకల్యంగల మట్టపల్లి వెంకటరమణ ఇంటివద్ద ఓటు వేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. అందులో భాగంగా హోం ఓటింగ్ విధానాన్ని పూర్తిగా వీడియోగ్రఫీ ద్వారా పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటింగ్ వేసే కంపార్ట్మెంట్‌వద్ద మాత్రం ఎలాంటి వీడియోగాని,ఫోటోలుగాని తీయరాదని గోప్యత పాటించాలన్నారు. ఈ విషయంలో ఎన్నికల సిబ్బంది జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ రిటర్నింగ్ అధికారి రవి, కనగల్ తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై విద్యార్థులచే అవగాహన ర్యాలీ

సత్తుపల్లి, నవంబర్ 20, (ప్రభాతవార్త):

అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ప్రజా స్వామ్య వ్యవస్థలో తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా ఓటరు ఉండాలని సత్తుపల్లి పట్టణంలో జేవీఆర్ ప్రభుత్వ కళాశాల ఎలక్ట్రోలర్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన ర్యాలీ మరియు మానవహారాన్ని విద్యార్థినీ, విద్యార్థులచే నిర్వహించారు. ఈ ర్యాలీని జేవీఆర్ డిగ్రీ కళాశాలలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక్ చక్రవర్తి , కళాశాల ప్రిన్సిపల్ కె. విజయ్ కుమార్‌లు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.

ఈ ర్యాలీ సత్తుపల్లి పట్టణంలోని గుడిపాడు రోడ్డు మీదుగా నేతాజీ సెంటర్ వరకు చేరుకొని బస్టాండ్ మీదుగా కళాశాలకు చేరుకుంది. అనంతరం నేతాజీ స్కూల్ వద్దకు చేరుకొని విద్యార్థులు మానవ హారంగా ఏర్పడి ప్లేకార్డుల ద్వారా ఓటు బంగారు భవితకు బాట అని , ప్రలోభాలకు లొంగవద్దని, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలను చైతన్య పరుస్తూ నినాదాలతో విద్యార్థినీ, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రోలర్ క్లబ్ కన్వీనర్ కె. రాజ్యలక్ష్మీ, ఉపాధ్యాయులు షేక్. ఫీర్ సాహెబ్, ఎన్‌సిసి కేర్ టేకర్ రవి కుమార్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్లు బంగారి, శరణ్, ఎంపివో కృష్ణ,అధ్యాపకులు వినోద్ కుమార్, విజయలక్ష్మీ, శ్రీనివాస్, రాంబాబు, రామచంద్రరావు, మధు, వీరన్న, ఎన్ఎస్ఎస్ మరియు ఎన్‌సీసీ వాలంటీర్లు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## చంద్రబాబుకు బెయిల్ మంజూరు పట్ల దేశం నేతల హర్షం

సత్తుపల్లి, నవంబర్ 20, (ప్రభాతవార్త):

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం పట్ల సత్తుపల్లి తెలుగుదేశం నేతలు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన వేంసూరు గ్రామంలో తె లుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు బొంతు భాస్కర్‌రావు ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన రహదారిలో తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. చంద్రబాబు నాయుడిని ఆంధ్ర ప్రదేశ్ సీఎం జగన్ అక్రమంగా స్కిల్ స్కామ్ పేరుతో అక్రమంగా అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలు లో పెట్టడా న్ని బొంతు భాస్కర్‌రావు తీవ్రంగా ఖండించారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే పరిపాలన దక్షకుడిగా, మచ్చలేని నాయకుడిగా సుపరిపాలన అందించిన చంద్రబాబు నాయుడి వైపే న్యాయం ఉందని ఈసందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు తప్పుడు కేసులు మోపడం మంచిది కాదని, ఆయన నిర్దోషిగా బయటకు వస్తారని భాస్కర్‌రావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్ల పాల్గొన్నారు.



## కేటీఆర్ రోడ్ షోలో ఎన్ఎస్‌యూఐ ప్లకార్డులతో నిరసన

వలిగొండ, (ప్రభాతవార్త) :

తెలంగాణ ఎన్నికల్లో భాగంగా సోమవారం నిర్వహించిన రోడ్ షోలో కేటీఆర్ ప్రసంగిస్తుండగా ఎన్ఎస్‌యూఐ నాయకులు కేజీ టూ పీజీ ఉచిత విద్య ఎక్కడ, ఇంటికో ఉద్యోగం, డిగ్రీ కళాశాల ఎక్కడ అని నినాదాలు చేయడంతో కేసిఆర్ అసభ్య పదజాలంతో దూషించగా ఎన్ఎస్‌యూఐ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని రూమ్‌లో బంధించారు. దీంతో కేటీఆర్ వెళ్ళిన వెంటనే పోలీసులకు, కాంగ్రెస్ శ్రేణులకు వాగ్వివాదం చోటుచేసుకుంది. అదేవిధంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులు ఒకరినొకరు దూషించుకుని గందరగోళం సృష్టించారు. పోలీసుల జులుం నశించాలని, పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తలను నినాదాలు చేశారు. అదుపులోకి తీసుకున్న ఎన్ఎస్‌యూఐ నాయకులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దీంతో బంధించిన వారిని పోలీసులు విడుదల చేశారు. మొత్తం మీద కేటీఆర్ రోడ్ షో వలిగొండలో గందరగోళం నెలకొల్పినట్లు అయ్యింది.




## 22న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

మోటకొండూర్, నవంబర్ 20, (ప్రభాతవార్త :

మోటకొండూర్ మండలం కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వీరస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశా నికి మండలంలోని వివిధ శాఖల అధికారులు పూర్తి సమాచారంతో సకాలంలో సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల అధికారులు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

ఎన్నికల అధికారులు సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు క్రిటికల్ పోలింగ్ కేంద్రాలైన పల్లెర్ల, తుక్కాపురం, టిరాపాక, పారుపల్లి, పల్లెపహాడ్, కొరటికల్, ఆత్మకూరు గ్రామాల పోలింగ్ కేంద్రాలలో కరెంట్, రాంపులు, మంచినీటి వసతి, మరుగుదొడ్డి వసతులు గురించి పరిశీలన చేశారు. వారి వారి పోలింగ్ కేంద్రాలలో ఎంతమంది ఓటర్లు షీ, పురుష ఓటర్ల వివరాములు, ఓటర్ల స్లిప్పులు పంపిణీ విషయమై అందరూ బిఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల పరిశీలన చేసిన జనరల్ అబజర్వర్ సీఎస్ మహేశ్వరన్ తదుపరి సంతృప్తి చెందారు. వీరి వెంట ఎంపీడీఓ ఎండి.నిరంజన్, ఆర్ఐ చిప్పలపల్లి యాదగిరి, విజయసింహా రెడ్డి, ఆయా గ్రామాల కార్యదర్శులు, బిఎల్ఓలు నరేష్, హసీనా బేగం, శ్రీనివాస్, లక్ష్మీ, కవిత, మాధవి, హేమలత శ్రీనివాసు, విజయ, పాల్గొన్నారు.

## చిత్రలేఖనంలో లోటస్‌కు బహుమతి



మిర్యాలగూడ, నవంబర్ 20 ప్రభాతవార్త

ఎన్టిపిసి లిమిటెడ్ గవర్నమెంట్ అఫ్ ఇండియా ఎంటర్ ప్రైజెస్ తెలంగాణలో ఈనెల 16న నిర్వహించిన రాష్ట్రస్థాయి బాలబాలికల చిత్రలేఖనంలో మిర్యాలగూడ పట్టణం అశోక్‌నగర్‌లో గల లోటస్ హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థి కె.రిత్విక్‌రెడ్డి వేసిన సేవ్ ఎర్త్ అనే అంశంలో ప్రత్యేక బహుమతి లభించింది. ఈ బహుమతి ద్వారా రూ.7500, సర్టిఫికెట్, రూ.2వేలు, మెమోంటో, సర్టిఫికెట్ గెలుచుకున్నాడని లోటస్ హైస్కూల్ చైర్మన్ బొద్దుపల్లి వరప్రసాద్, డైరెక్టర్, డాక్టర్ సుష్మ, ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్‌రెడ్డిలు తెలిపారు. బహుమతి సాధించిన విద్యార్థిని అభినందించారు.

## నేరాలు-దారుణాలు

### బిఆర్ఎస్ అభ్యర్థి ఉపేందరరెడ్డి వాహనాల తనిఖీ





నేలకొండపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:

పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి ఎన్నికల ప్రచారం నిమిత్తం ప్రయాణిస్తున్న కారును, ప్రచార వాహనంను సోమవారం అప్పలనర్సింహపురం-కొంగర క్రాస్‌రోడ్ వద్ద పోలీసులు వాహనాలను ఆపి తనిఖీ చేసారు. రెండు వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేసారు. ఎన్నికల కోడ్ అమలు దృష్ట్యా పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. వాహనాల తనిఖీలకు సహకరించిన కందాళ ఉపేందరరెడ్డికి పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు.

### జర్నలిస్టు బుచ్చాలు అనారోగ్యంతో మృతి



నేలకొండపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:

నేలకొండపలి ్ల మండలంలోఓ దినపత్రిక రిపోర్టర్, సీనియర్ జర్నలిస్టు, మండల ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి తోళ్ల బుచ్చాలు అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. మృతుడు తోళ్ల బుచ్చాలుకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఖమ్మంలోని ప్రయివేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందిన బుచ్చాలు మృతదేహంను స్వగ్రామమైన మండ్రాజుపల్లి గ్రామంకు అంబులెన్స్ వాహనంలో తీసుకు వచ్చారు. మృతుడు భౌతికకాయంను పాలేరు బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. అలాగే, మృతుడు భౌతికకాయం ను సందర్శించి నివాళులు అర్పించిన వారిలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు వంగవీటి నాగేశ్వరరావు, వజ్జా శ్రీనివాసరావు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజనీ, తాటికొండ కన్నయ్య, పొట్టపింజర నాగులు, యాతాకుల భాస్కర్, బచ్చలకూరి శ్రీనివాసరావు, ఎస్‌కే.హుస్సేన్, కుక్కల సామేలు, పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

### బుచ్చాలు మృతి పట్ల జర్నలిస్టుల నివాళి



బుచ్చాలు సోమవారం మృతి సమాచారం తెల్సిన వెంటనే స్థానిక ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు మృతుడు బుచ్చాలు స్వగ్రామమైన మండ్రాజుపల్లి గ్రామంకు వెళ్ళి మృతుని భౌతికాయంను సందర్శించి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వెంకటేశ్వర రావు, జర్నలిస్టులు మేళ్ళచెరువు వెంకటేశ్వర్లు, అత్తులూరి హనుమంతరావు, వడ్డమూడి వెంకటేశ్వర్లు, పోలంపల్లి నాగేశ్వరరావు, ఎన్‌డి కర్ణ, శ్రీనివాసరెడ్డి, ఉపేందర్ తదితరులు ఉన్నారు.




# కార్తీక సోమవారం సందర్భంగా శైవక్షేత్రాల్లో ప్రత్యేక పూజలు

*భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :*
భద్రాచలంలో కార్తీక సోమవారంను పురస్కరించుకుని శైవక్షేత్రాలు భక్తులకు కిక్కిరిసిపోయాయి. ఈ నేపథ్యంలో భక్తులు ఉదయాన్నే పవిత్ర గౌతమీ నదిలో పుణ్యస్నానమాచరించారు. స్నానమానంతరం శైవక్షేత్రాలకు వెళ్ళి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక సోమవారం రోజున నది స్నానం చేసినా, దాన ధర్మాలు చేసిన ఆ పరమశివుడి అనుగ్రహం ఉంటుందని, చేసిన పాపాలు తొలుగుతాయని, నేరుగా కైలాసానికి చేరుతారని భక్తుల నమ్మకం.



## పొంగులేటి, తుమ్మల పర్యటనను విజయవంతం చేయండి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో.చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం దుమ్ముగూడెం మండలంలో చేపట్టే పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుంజా శ్రీనివాస్ కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం ఆ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బైరెడ్డి సీతారామారావు అధ్యక్షతన లక్ష్మీనగరం గ్రామంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా కుంజా శ్రీనివాస్ మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల నుండి తూరుబాక వరకు రోడ్ షో నిర్వహిస్తున్నారని లక్ష్మీనగరంలో జరిగే కాంగ్రెస్ పార్టీ కార్నర్ సభకు భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ పాల్గొననున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల భోజన్‌బాబు, తోటమళ్ళ సుధాకర్, పూజారి సుర్యచంద్రరావు, గొంది బాలయ్య, తెల్లం హరికృష్ణ, కనుబుద్దిదేవా, గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం అటవీ రేంజ్ పరిధిలోని దుమ్ముగూడెం మండలం పెద్దబండిరేవు గ్రామం నుండి ఆటోలో అక్రమంగా తరలిస్తున్న కలపను దుమ్ముగూడెం డీఆర్‌వో శోభన్ తన సిబ్బందితో కలిసి సోమవారం దాడి చేసి పట్టుకున్నారు. టీఎస్04యూబీ2437 నెంబర్ గల ఆటోలో అక్రమంగా కలపను తరలిస్తున్నారనే సమాచారంతో ఈ దాడులు నిర్వహించారు. ఆటోలో ఉన్న కలపతో పాటు నర్సింహారావు అనే వ్యక్తిని అటవీ శాఖ అధికారులు అదుపులోకి తీసుకుని స్వాధీన పరుచుకున్న కలపను, ఆటోను దుమ్ముగూడెం అటవీ రేంజ్ కార్యాలయానికి తరలించారు. పట్టుకున్న కలప విలువ సుమారు రూ.13,143లుగా అటవీ అధికారులు అంచనా వేశారు. ఈ దాడుల్లో అటవీ శాఖ సిబ్బంది వీరేందర్, సర్వేశ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీబాలదుర్గాదేవీ ఆలయంలో భజన సంకీర్తనలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ తిరుపతి వారి ఆధ్వర్యంలో భద్రాచలంలో వెలసి ఉన్న శ్రీబాలదు ర్గాదేవీ, మానసాదేవి ఆలయంలో టీటీడీ ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవాలయంలో సోమవారం భజన సంకీర్తనలు నిర్వహించారు. భద్రాచలంకు చెందిన స్వరరాగసుధ భజన మండలి వారిచే భజన సంకీర్తనలను ఆలపించారు. భజన సంకీర్తనలు పలువురు భక్తులను అలరించారు. రెండవ రోజు మంగళవారం హనుమాన్‌చాలీసా పారాయణం, ధార్మిక ఉపన్యాసం నిర్వహించడం జరుగుతుందని టీటీడీ హిందూ ధర్మపరిషత్ ధర్మాచార్య పిలకా నాగేందర్‌రెడ్డి భక్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో భజన బృంద సభ్యులు కొల్లు సునీత, అరుణ, సుశీల, మణి, రామలక్ష్మి, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తాత మధు అవమానకర వ్యవహార శైలిని ఖండిస్తున్నాం

### -కాంగ్రెస్, సీపీయం అభ్యర్థులు పొదెం వీరయ్య, కారంపుల్లయ్య

*భద్రాచలం, ప్రభాతవార్త :*
ఎమ్మెల్సీ తాత మధు, భద్రాచలం బీఆర్ఎస్ నాయకులు అవమానకరంగా పత్రికా ప్రతినిధులతో వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని భద్రాచలం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం, సీపీయం ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్యలు ఖండించారు. భద్రాచలం ప్రాంతానికి మంచి చేయడానికి నిత్యం శ్రమించే పత్రిక ప్రతినిధులను అవమానించటానికి ఎమ్మెల్సీ తాత మధుకు ఏ అధికారం ఉందని, ఇకనైనా పత్రికా ప్రతినిధులపై వ్యవహార శైలిని మార్చుకోవాలని, బేషరతుగా పత్రికా ప్రతినిధులకు క్షమాపణ కోరాలని పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు.

## హై కోర్టు జడ్జీని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల

*సారపాక, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి భద్రాచలం వాసి అయిన భీమపాక నగేష్‌ను భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆల సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాకు విచ్చేసిన న్యాయమూర్తి నగేష్ ఐటీసీ విశ్రాంతి భవనంలో బస చేయగా కలెక్టర్ ప్రియాంక ఆల కలిసి మొక్కను అందజేశారు.

## ఆపదలో నేనున్నానంటూ 14 సార్లు రక్త దానం

### పలువురి ప్రశంసలు

*ఏటూరు నాగారం, నవంబర్ 20, ప్రభాతవార్త:*



ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన కుదురుపాక రాజేష్ ఆపదలో నేనున్నానంటూ 14 సార్లు రక్తదానం చేసి పలువురి ప్రశంసలు అందుకున్నారు. సోమవారం వాజేడు మండలం, పేరూరు గ్రామానికి చెందిన చిన్నపల్లి భవానీ అనే గర్భవతికి ఎ పాజిటివ్ రక్తం అత్యవసరం అవగా, ఈ విషయం తెలుసుకున్న రాజేష్ వెంటనే స్పందించి స్థానిక సామాజిక వైద్యశాలలో ప్రెస్ క్లబ్ అ ధ్యక్షులు అబ్జల్ పాషా ఆధ్వర్యంలో రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో గంపల శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయు జిల్లా అధ్యక్షుడిగా శిరుప సతీష్ కుమార్

### ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ఎస్టీయు లక్ష్యం

### స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పర్వత రెడ్డి

**ములుగు, నవంబర్ 20, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్టీయు భవన్‌లో జిల్లా కౌన్సిల్ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి పర్వత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎస్టీయు కృషి చేస్తుందని అన్నారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కమిటీలో జిల్లా అధ్యక్షుడిగా శిరుప సతీష్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులుగా రెడ్డి రాంబాబు, బోనోతు విజయ, ఆర్థిక కార్యదర్శిగా ఇనుగాల సూర్యనారాయణ, ఉపాధ్యక్షులుగా బండారి జగదీష్, మూడ్ కసన్ సింగ్, మహిళా ఉపాధ్యక్షురాలిగా హేమలత, అదనపు కార్యదర్శులుగా ఉట్నూరి రాంబాబు, లాలయ్య, కార్యదర్శులుగా శేషాచలం, బంగారు నాయుడు, చెవుల మహేష్, గుగులోతు దేవి, బానోత్ లలిత, సుజాత, ప్రవంతి జిల్లా కార్యవర్గ సభ్యులుగా సోలం కిష్టయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, ఎన్నికల అధికారిగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దాసరి రామ్మూర్తి, గజవెల్లి విష్ణు, కందిక రాజు, జన్ను శ్యామ్సన్, సల్లూరి రమేష్ బాబు, మంచర్ల టవీ వీరభద్రం, వాంకుడోతు రాంబాబు, రమణయ్య, సుమలత, నాగేశ్వర్ రావు, రమేష్ పాల్గొన్నారు.

## బైక్ మెకానిక్ యూనియన్ అధ్యక్షులు

### యాకుబ్ పాషాతో పాటు బిఆర్ఎస్‌లో

### 20 మంది మెకానిక్‌లు బిఆర్ఎస్‌లో చేరిక

### గులాబీ కండువా కప్పిన ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి

**ములుగు, నవంబర్ 20, ప్రభాతవార్త :**
ములుగు పట్టణ కేంద్రానికి చెందిన బైక్ మెకానిక్ యూనియన్ ప్రెసిడెంట్ యాకుబ్ పాషా ఆధ్వర్యంలో సుమారు 20 మంది బైక్ మెకానిక్‌లు ములుగు బిఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో సోమవారం చేరారు. పార్టీలోకి చేరేందుకు వచ్చిన వారికి ఎమ్మెల్సీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధికి ఆకర్షితులపై అనేక మంది వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ లో చేరుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు ఇస్తామని, ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ రెడ్డి, దొడ్డపల్లి రఘుపతి, శశికాంత్, మండల శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాబుకు బెయిల్ పట్ల తెదేపా కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

## -మధిరలో బాణాసంచ కాల్చి,స్వీట్లు పంపిణీ



మధిర,నవంబర్20(ప్రభాతవార్త

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎపి హైకోర్టు తెదేపా అధినేత నారాచంద్రబాబునాయుడుకు రెగ్యూలర్ బెయిల్‌ను మంజూరుచేయడం పట్ల తెదేపా,కాంగ్రెస్ పార్టీల శ్రేణులు సోమవారం మధిర పట్టణంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుతూ సంబురాలు చేసుకున్నారు. ఈసందర్భంగా ఆపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డిరామనాథం మాట్లాడుతూ రాజకీయ దురుద్దేశంతో చంద్రబాబుపై ఎపి ప్రభుత్వం,సిఎం జగన్ పెట్టిన అక్రమ కేసులో ఎట్టకేలకు న్యాయం లభించిందన్నారు. మచ్చలేని రాజకీయజీవితం గడిపిన ఆయనపై కక్షపూరితంగా కేసులను నమోదుచేసి అరెస్ట్ చేయడం, జ్యూడీషియల్ కస్టడీలో ఉన్న ఆయనపై అక్రమంగా మరికొన్ని కేసులను నమోదుచేసి పిటివారెంట్‌లు జారీ చేసి బెయిల్ వచ్చినా జైల్లోనే ఉంచాలన్న దుష్టసంకల్పంతో పారదర్శక విచారణ చేపట్టాల్సిన ప్రభుత్వ విభాగాలను నియంత్రిస్తూ రాక్షసచర్యలకు జగన్ పాల్పడ్డాడరని విమర్శించారు. స్కిల్ కేసులో హైకోర్టు బెయిల్ మంజూరు చేయడం ప్రభుత్వానికి చెంపపెట్టుగా పేర్కొన్న రామనాథం, సుప్రీంకోర్టులో ఉన్న స్వాష్‌పి టీషన్‌పై కూడా తీర్పు చంద్రబాబుకు న్యాయం చేయగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేసారు. ఈకార్యక్రమంలో నాయకులు మల్లాదిహనుమంతరావు, మార్నేటి పుల్లారావు, చెరుకూరి కృష్ణారావు, చేకూరిశేఖర్ బాబు, వేమూరిసునీల్, యలమంచిలిశివ, కట్టాసుధీర్‌లతో పాటు కాంగ్రెస్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, కోనా ధనికుమార్,మిర్యాలరమణ లతో పాటు పెద్దఎత్తున పార్టీల శ్రేణులు,నాయకులు పాల్గొన్నారు.




## రాయపట్నంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు



మధిర,నవంబర్20(ప్రభాతవార్త

మండల పరిధిలోని రాయపట్నం గ్రామంలోని పలు కుటుంబాలు మంగళవారం జిల్లా కాంగ్రెస్ నాయకుడు డా.కోటరాంబాబు, అమ్మఫౌండేషన్ ఛైర్‌పర్సన్ మల్లునందినివిక్రమార్కల సమక్ష్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. పార్టీలో చేరిన కుటుంబాలకు కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ప్రజలఅందరి పార్టీ అని,పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి అండగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు సూరంశెట్టికిశోర్, అద్దంకిరవికుమార్,నిడమానూరువంశీలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# బైపాస్ రోడ్డు గుంతలమయం..

### నిత్యం సిమెంట్ లారీలు, ఇతర వాహనాలు వెళ్లే రహదారి ఇదే -గుంతలతో వాహన రాకపోకలకు ఇబ్బందులు

హుజూర్‌నగర్‌టౌన్ , ప్రభాతవార్త

హుజూర్‌నగర్‌లోని కోదాడ రహదారి నుంచి మేళ్లచెరువు, మఠంపల్లికి వెళ్లే బైపాస్ రహదారి గుంతలమయంగా మారి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. నియోజకవర్గంలోని మేళ్లచెరువు, మఠంపల్లిలలో 15కుపైగా సిమెంట్ ఫ్యాక్టరీలకు చెందిన వందలాది భారీ లారీలు, మేళ్లచెరు వు శివాలయం, మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి, ఎర్రవరం బాల ఉగ్రనరసింహస్వామి దేవాలయాలకు వచ్చీపోయే భక్తులకు ఇదే ప్రధాన బైపాస్ రహదా రి. అంతేగాకుండా మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం, హుజూర్‌నగర్ మండలాలకు చెందిన వ్యవసాయ రవాణా వాహనాలు, అలాగే పలు గ్రామా లకు వెళ్లే కార్లు, ట్రాక్టర్లు, ఆటోలు, ఇతర వాహనాలు వందలాదిగా ప్రతిరోజు హుజూర్‌నగర్, కోదాడ, మిర్యాలగూడ తదితర ప్రాంతాలకు ఈ బైపాస్ రహదారి ద్వారానే వచ్చిపోతూ ఉంటాయి. అయితే 6 కిలోమీటర్ల ఈ రహదారిలో ఒక కిలోమీటర్ వరకు రహదారి పూరి_గా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనాలు ఆ గుంతలో ్ల పడి దెబ్బతింటూ రోడ్ల మీద ఎన్నో భారీ వాహనాలు నిలిచిపోయే పరిస్థితి అనేకసార్లు ఈ గుంతల వల్ల జరుగుతుంది. కోదాడ నుండి హుజూర్‌నగర్‌కు వచ్చే దారిలో ముక్త్యాల కాలువ వద్ద నుంచి ప్రారంభమయ్యే ఈ బైపాస్ రహదారి గుండానే ప్రముఖ పుణ్యక్షేత్రంగా ఈ మధ్య వార్తల్లోకి వచ్చిన ఎర్రవరం బాల ఉగ్రనరసింహస్వామి దేవాలయానికి వెళ్లే దారి కూడా ఇదే కావడంతో నిత్యం ఈ రహదారి రద్దీ పెరిగి ఇటీవల ఇంకా వాహనాల రాకపోకలు ఇంకా పెరిగాయి. ప్రతిరోజు వందలాది వాహనాలు వచ్చీ పోతుండే ఈ రహదారిలో ఏర్పడ్డ భారీ గుంతల వల్ల ఎర్రవరం దేవాల యానికి వచ్చీపోయే భక్తుల వాహనాలతోపాటు ఇతర ప్రాంతాలకు సిమెంట్



రవాణా చేసే లారీలకు ఇబ్బందిగా మారుతుంది. సిమెంట్ లారీలు ఇదే మార్గం గుండా బెంగుళూరు, చెన్నై, మహారాష్ట్ర, హైద్రాబాద్, విజయవాడ, ఖమ ్మం, వరంగల్‌లాంటి ప్రాంతాలకు వెళుతుంటాయి. అలాంటి ఈ రహదారిలో ఏర్పడ్డ గుంతలవల్ల వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే రోడ్డు మరమ్మతులు చేసి బైపాస్ రహదారిని బా గు చేయాలని పలువురు కోరుతున్నారు.

## ప్రభుత్వ నిధులు రాగానే రోడ్డు బాగు చేస్తాం

## ఆర్‌అండ్‌బి జెఈ శివకుమార్

హుజూర్‌నగర్‌టౌన్ , ప్రభాతవార్త



6 కిలోమీటర్ల బైపాస్ రహదారిలో గతంలో కొంత భాగం మరమ్మతులు చేశాం. ఇదే రహదారిలో మరో కిలోమీటర్ వరకు ఉన్న గుంతలు పూడ్చేందుకు అవసరమైన నిధుల కోసం త్వరలో ప్రభుత్వానికి నివేదిక పంపి నిధులు రాగానే వెంటనే పనులు ప్రారంభించి రోడ్డు మీద ఉన్న గుంతలు పూడ్చి రవాణా సమస ్యను పరిష్కరిస్తా_ం.

# కేటిఆర్ రోడ్‌షోకు అపూర్వ స్పందన...జన సంద్రమైన మిర్యాలగూడ



పుల్ జోస్‌లో..బిఆర్ఎస్ శ్రేణులు





### భాస్కర్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించండి: కేటిఆర్

మిర్యాలగూడ, నవంబర్ 20 ప్రభాతవార్త

మిర్యాలగూడ నియోజకవర్గ భారాస ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం పట్టణంలో భారాస కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు మిర్యాలగూడ పట్టణంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి సాగర్ రోడ్డు మీదుగా రాజీవ్‌చౌక్ వరకు చేపట్టిన రోడ్‌షోకు అపూర్వమైన స్పందన లభించింది. మిర్యాలగూడ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని వేములపల్లి, మాడ్గులపల్లి, అడవిదేవులపల్లి, దామరచర్ల, మిర్యాలగూడ మండలాల నుండి భారీగా తరలిరావడంతో మిర్యాలగూడ పట్టణం జనసంద్రాన్ని తలపించింది. బిఆర్ఎస్ శ్రేణులు పూలు చల్లుతూ నృత్యాలు, అటపాటలతో కేటిఆర్‌కు ఘనస్వాగతం పలికారు. రోడ్‌షో ప్రాంతమంత గులాభిమయంగా మారి కేటిఆర్ మాట్లాడుతుంటే ఈలలు, కేరింతలు, చప్పట్లతో మారుమోగింది. తెలంగాణ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కళాకారులు అలపించిన అటలు సబికులను అకట్టుకున్నాయి. జై తెలంగాణ నినాదాలతో సబికుల నుండి ప్రతిస్పందనను అశించిన కేటిఆర్ వారి ఉత్సాహాన్ని చూసి తన ప్రసంగాన్ని కొనసాగించారు. రోడ్‌షో విజయవంతానికి కృషి చేసిన గులాభి శ్రేణులు కార్యక్రమం విజయవంతం కావడంతో వారిలో జోష్ నింపింది. మహిళలు, యువకులు కేటిఆర్ తమ ప్రసంగంలో ప్రభుత్వ పథకాలను వివరిస్తూంటే హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ గాలిలో చేతులుపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎంపిపి నూకళ తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నాగార్జుచారి, ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్, యువ నేతలు నల్లమోతు సిద్ధార్థ, నల్లమోతు చైతన్య, జడ్‌పి కో-అప్షన్ సభ్యులు మోసిన్‌అలీ, ఎఎంసి చైర్మన్ బైరం బుచ్చయ్య, వైస్‌చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు,పాక్స్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పాలుట్ల బాబయ్య, కౌన్సిలర్లు నిరంజన్‌రెడ్డి, ఇలియాస్, ఉదయ్‌భాస్కర్, మల్గం రమేష్, సాధినేని స్రవంతిశ్రీనివాస్‌రావు, ఎఎంసి మాజీ చైర్మన్ చిట్టిబాబునాయక్, మాజీ వైస్‌చైర్మన్ యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎండి షోయబ్, ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, నాయకులు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, పూనాటి లక్ష్మినారాయణ, సాధినేని శ్రీనివాస్‌రావు, వేణు, పోల నాగార్జున, కోటేశ్వర్‌రావు, తుమ్మల ఫణికుమార్, ఫహిమోద్దీన్, ఇమ్రాన్, గయాస్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-మావోయిస్ట్ ప్రభావిత పోలింగ్ స్టేషన్‌లలో పర్యటించిన ఎన్నికల పరిశీలకులు**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా, పకడ్బందీ చర్యలు తీసుకోవాలని భూపా లపల్లి అసెంబ్లీ ఎన్నికల జనరల్, పోలీసు పరిశీ లకులు అభయ్ నందన్ అభిస్తే, అమిత్ కుమార్ అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని మావోయిస్ట్ ప్రభావిత పోలింగ్ స్టేషన్‌లైన దూదేకులపల్లి, ఆజంనగర్, దీక్షకుంట, నందిగామ, పంబాపూర్, రాంపూర్, గోర్లబుద్దారంలో ఎన్నికల పరిశీలకులు పర్యటించి, పోలింగ్ స్టేషన్‌లలో మౌళిక సదుపాయాలు పరిశీలించి, ఓటర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శాంతియుత వాతావ రణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియో గించుకోవాలని అన్నారు. మావోయిస్ట్ ప్రభావిత కేంద్రాలపై నిఘా ఉంచాలని పోలీసులకు సూచించారు. అలాగే ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడితే తగిన చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదే శించారు. పోలింగ్ కేంద్రాల్లో అవస రమైన అన్ని వసతులు కల్పించా లని, ర్యాంపులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియకు అవసరమైన పనులను ముందస్తుగా ప్రణా ళికతో పూర్తి చేయాలన్నారు. ఎన్నికల్లో అన్ని శాఖల అధి కారులు సమన్వయంతో, సమి ష్టిగా పనిచేసి స్వేచ్ఛాయుత పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా సమర్థవంతంగా పనిచేయాలని ఎన్నికల పరిశీలకులు అభయ్ నందన్ అభిస్తే, అమిత్ కుమార్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి సిఐ రామ్‌నర్సింహ రెడ్డి, తాసీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ సంధ్యారాణి పాల్గొన్నారు.

# యువ ఓటర్ల భాగస్వామ్యం పెంచడానికి స్వీప్

**రిటర్నింగ్ అధికారి, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**

**జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన ఆర్ఓ**

**కొనసాగుతున్న ఓటరు చైతన్య కార్యక్రమాలు**

పోచమ్మ మైదాన్, నవంబర్ 20, ప్రభాతవార్త

యువ ఓటర్ల భాగస్వామ్యం పెంచడానికి స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలెక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వరంగల్ (తూర్పు) రిటర్నింగ్ అధికారి, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఓటరు చైతన్య కార్యక్రమంలో భాగంగా వరంగల్ (తూర్పు) 106 నియోజకవర్గ పరిధిలో సోమవారం ఏవివి కళాశాల వద్ద నుంచి ఎంజీఎం చౌరస్తా వరకు నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీని ఆర్ఓ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ఓ మాట్లాడుతూ వరంగల్ జిల్లా పరిధిలో కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటరు చైతన్య, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని, మెప్మా నుండి ఆర్పిలు, సిఒలు, ఏవివి కళాశాల ఎన్‌సిసికి చెందిన విద్యార్థిని, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ఓటుహక్కును వినియో గించుకోవాలని కోరుతూ అవగాహన కల్పించారు. ముఖ్యంగా 18, 19 సంవత్సరాల లోపు యువ ఓటర్లు వారి ఓటుహక్కును వినియో గించుకోవాలని కోరుతూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగు తుందన్నారు. ఈనెల 30న జరిగే ఓటింగ్‌లో యువత పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపు నిచ్చారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలో దాదాపు 150 స్వీప్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. పూర్తిస్థాయిలో పోలింగ్ శాతాన్ని పెంచడానికి ప్రతి ఒక్కరు సహకారం అవసరం అని, ప్రజలు




డబ్బు, మద్యం వంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలని ఆర్ ఓ ప్రజలను కోరారు. ర్యాలీ అనంతరం ఎంజీఎం చౌరస్తా వద్ద పాల్గొన్న సిబ్బందిచే ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు రిటర్నింగ్ అధికారి అనిసుర్ రషీద్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, ఇండస్ట్రీస్ జీఎం నర్సింహామూర్తి, డిపిఆర్ఓ ఆయూబ్ అలీ, నియోజకవర్గ నోడల్ అధికారి రాజేష్ కుమార్, సిడిపిఒ విశ్వజ, టిఎంసి రమేష్, సిఒలు అలీ, రాజ్ కుమార్, రజిత, రమ, ఐసిడిఎస్ సూపర్ వైజర్ భాగ్యమ్మ తదితరులుపాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికలు దేశ, రాష్ట్ర భవిష్యత్‌కు దిశానిర్దేశం

**- కేసీఆర్, ఎంఐఎం రెండుపార్టీల డీఎన్ఏ ఒక్కటే**

**- మాదిగ రిజర్వేషన్లకు బీజేపీ కట్టుబడి ఉంది.. చేసి చూపిస్తాం..**

**- మోడీని ప్రపంచం విశ్వగురువుగా గుర్తించింది**

**- కేంద్ర హోం శాఖమంత్రి అమిత్‌షా**

జనగామ టౌన్, నవంబరు 19 ప్రభాతవార్త :

అసెంబ్లీ ఎన్నికలు దేశ, రాష్ట్ర భవిష్యత్‌కు దిశా నిర్దేశం లాంటివని, అదేవిధంగా బీజేపీ ప్రధాని హామీ ఇచ్చిన విధంగా మాదిగ రిజర్వేషన్లకు బీజేపీ కట్టుబడి ఉందని అమలు చేసి చూపిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలో సోమవారం బీజేపీ పార్టీ అభ్యర్థి ఆరుట్ల దశమంత్‌రెడ్డి గెలుపుకోసం పట్టణంలోని ప్రెస్టన్‌గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సభలో కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా హాజరై మాట్లాడుతూ మొదట నియోజకవర్గంలోని కొమురెల్లి మల్లన్న, సిద్దుల గుట్ట సిద్దేశ్వరుని ఆశీస్సులు ఉండాలని, తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు దేశ, రాష్ట్ర భవిష్యత్‌కు దిశా నిర్దేశం లాంటివన్నారు. నిజాం రాచరిక పాలన, రజాకార్ల అఘాయిత్యాలకు నాటి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితో తెలంగాణ రాష్ట్రం ప్రజలు విముక్తి పొందారన్నారు. ఎంఐఎం పార్టీకి భయపడ్డ కేసీఆర్ సెప్టెంబరు17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించేందుకు వెనకడుగు వేస్తున్నారని, తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అధికారికంగా హైదరాబాద్ విమోచన దినోత్సవం నిర్వహిస్తామన్నారు. ఈసందర్భంగా వీరబైరాన్‌పల్లిలో రజాకార్ల దుశ్చర్య దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. బైరాన్‌పల్లి అమరులను స్మరించుకుంటూ స్మారక స్మృతి నిర్మించబోతున్నామన్నారు. ప్రస్తుత అధికార పార్టీ ఎమ్మెల్యే భూకబ్జాలు, ల్యాండ్ మాఫియా చేస్తుంటే ఇప్పుడు వచ్చిన అభ్యర్థి కూడా అదేకోవకు చెందిన వ్యక్తి అని ఆరోపించారు. కేసీఆర్, ఎంఐఎం రెండు పార్టీలు ఒకే డీఎన్ఏకు చెందినవని, 2జీ కేసీఆర్, 3జీ ఎంఐఎం, 4జీ కాంగ్రెస్ అని మూడు కుటుంబ పార్టీలేనని, బీజేపీ ఒక్కటే ప్రజల పార్టీ అన్నారు. మోడీని ఈ ప్రపంచం విశ్వగురువుగా గుర్తించిందని, జి 20సదస్సులో ప్రపంచ నాయకుడిగా మోడీకి ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. 70ఏళ్ల స్వాతంత్రానంతరం బ్రిటీష్ భవనాల్లోనే పరిపాలన జరుపుకున్నామని మోడీ వచ్చిన తరువాత కొత్త పార్లమెంట్ నిర్మాణం చేసుకుని దేశ ఔన్నత్యాన్ని మరింత పెంచామన్నారు. మోడీ కృషివల్ల చంద్రయాన్‌కు వెళ్లి మువ్వన్నెల జెండాను ఎగురవేయగలిగామని, 75ఏళ్ల స్వాతంత్ర్యంలో ఏ పార్టీ వ్యక్తి తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రిని చేయలేదని, బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ వ్యక్తిని సీఎం చేసి గౌరవిస్తామన్నారు. అదేవిధంగా మాదిగల రిజర్వేషన్లకు బీజేపీ పార్టీ కట్టుబడి ఉందని, అది చేసి నిరూపిస్తాం అన్నారు. నంబర్ వన్ అవినీతిలో కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు పొందిందని, బీజేపీ అధికారంలోకి రాగానే కేసీఆర్‌తోపాటు ఆయన కుటుంబం జైలుకు వెళ్లక తప్పదన్నారు. మిషన్ భగీరథ, పాస్‌పోర్టు, మియాపూర్ భూములు, ఔటర్‌రింగ్‌రోడ్డు, మిషన్ కాకతీయ, మిషన్‌భగీరథ, ఓఆర్‌లతో వేల కోట్లు అవినీతి జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా ముస్లింలకు కల్పించిన నాలుగు శాతం రిజర్వేషన్లు బీజేపీ అధికారంలోకి రాగానే తొలగించి ఎస్సీ, బీసీలకు ఇస్తామన్నారు. నిజాంబాద్‌లో పసుపు రైతులకు అంతర్జాతీయంగా మార్కెట్ పెంచేందుకు బీజేపీ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ధాన్యానికి మద్దతు ధర రూ.3100కు పెంచుతామని, అర్హులైన ప్రతీ మహిళకు ఏడాదిలో నాలుగు సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. పేదలకు కార్పోరేట్ వైద్యంకోసం పదిలక్షలు సాయం అందిస్తామని, వచ్చే ఏడాది అయోధ్య రామ మందిరంలో విగ్రహాల ప్రతిష్టకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ముఖ్య అతిథిగా రానున్నారని, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అయోధ్య యాత్రకు ఉచితంగా అవకాశం కల్పిస్తామన్నారు. మూడవసారి నరేంద్రమోడీని

# పోలింగ్ కేంద్రాలకు బారికేడింగ్ ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్20, ప్రభాతవార్త



ప్రహరిలేని పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలకు బారికేడింగ్ ఏర్పాటు చేయాలని మహబూబాబాద్ ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక ఆదేశించారు. సోమవారం పోలింగ్ కేంద్రాల వసతుల కల్పనలను పరిశీలించేందుకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక మండలంలోని వి.ఎస్ లక్ష్మీపురం గ్రామంలోని హైస్కూల్‌ను సందర్శించారు. మన ఊరు మనబడి ప్రణాళికలో భాగంగా పాఠశాలకు అభివృద్ధి పనులు మంజూరైనప్పటికీ చేపట్టకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు ఉన్నప్పటికీ ప్రజాప్రతినిధుల్లో ఉత్సాహం లేకపోవడం అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముందుకు రాకపోవడం వంటి కారణాలతో విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని ఇది సరైంది కాదన్నారు. పాఠశాలల్లో గదులను పరిశీలిస్తూ పోలింగ్‌కు అనుకూలంగా ఉన్నాయా లేవా వాటిల్లో చేపట్టే పనులు, ఏర్పాటు చేసే సౌకర్యాలు అధికారులకు వివరించారు. కలెక్టర్ వెంట తహశీల్దారు భాగవాన్‌రెడ్డి, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# స్ట్రాంగ్ రూమ్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

నర్సంపేట, నవంబర్ 20, ప్రభాతవార్త



జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అసెంబ్లీ ఎన్నికల నిర్వా హణలో భాగంగా సోమ వారం పట్టణంలోని వ్యవ సాయ మార్కెట్ యార్డులో స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లా డుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్ట్రాంగ్ రూమ్‌తో పాటు ఇతర ఏర్పాట్లు, పకడ్బందీగా పోలీసులకు, అధికారులకు ఉండాలని సూచించారు. ఆమెతో పాటు ఆర్డీవో కృష్ణవేణి, ఏఆర్వో విశ్వప్రసాద్‌లు ఉన్నారు.

## ఓటుహక్కు అవగాహణ

# కరపత్రాల ఆవిష్కరణ

నెల్లికుదురు, నవంబర్ 20, ప్రభాతవార్త




ఓటుహక్కు ఉన్న ప్రతి ఓటరు తమతమ ఓటుహక్కును వినియో గించుకో వాలని స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్లో ఓటు హక్కు వినియోగంపై ఆరోగ్య మిత్ర స్వచ్ఛంధ సంస్థ ఆధ్వ ర్యంలో ముద్రించిన కరపత్రాలను ఎస్సై చేతుల మీదుగా ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో వైల్డు వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ దేవిడ్,డాక్టర్ అశోక్,తండ సర్పంచ్ ఉపసర్పంచ్ రవి,ఆలేరు గ్రామపంచాయతీ కార్యదర్శి జానీపాష,ఏఎస్ఐ యాకయ్య,పోలీసులు రమాదేవి,ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని పురుగు

# మందులు విక్రయిస్తే చర్యలు

నర్సింహులపేట,నవంబర్ 20, ప్రభాతవార్త

అనుమతులు లేని పురుగుమందులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ అన్నారు. విత్తన దుకాణాల్లతో స్టాక్ బోర్డు,ధరల పట్టికను ఏర్పాటు చేయాలని, విత్తనాలు,పుగురుమందులు విక్రయించేటప్పుడు తప్పనిసరిగ్గా రశీదులు ఇవ్వాలని సూచించారు.

# ఆదరించండి అందరికీ అండగా ఉంటా

**- దేశంలో బీజేపీకి.. రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు ఓటమి తప్పదు**

**- విలేఖరుల సమావేశంలో సీపీఐ నేత కూనంనేని సాంబశివరావు**

**- కూనంనేనికి మా సంపూర్ణ మద్దతు : దళిత సంఘాల ఐక్య కూటమి**

కొత్తగూడెం, నవంబర్ 20 - (ప్రభాతవార్త):

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే తనను ఆదరించి గెలిపించాలని కాంగ్రెస్, సీపీఎం, దళిత సంఘాల ఐక్యవేదిక బలపరుస్తున్న సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెంలోని రామాటాకీస్ ఏరియాలో ఉన్న శేషగిరిభవన్ సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో దళిత సంఘాల ఐక్య కూటమి నాయకులు కూనంనేనికి తమ సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ... తన హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరిగింద న్నారు. తుదిశ్వాస ఉన్నంత వరకు ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తానని అన్నారు. అసలు ఓడిపోయిన తర్వాత ఐదేళ్ల వరకు జలగం



వెంకటరావు ఎక్కడున్నారని... ఇన్ని రోజులుగా గుర్తుకురాని నియోజకవర్గ ప్రజలు .. ఇప్పుడు సడన్‌గా ఎన్నికలు అనగానే ఎక్కడి నుంచి ఊడిపడ్డారు... ఇలాంటి నాయకులు ప్రజలు మేలు చేస్తారా..? స్థానికంగా ప్రజలతో ఉండే వారు మేలు చేస్తారా.? అంటూ ఆయన ప్రశ్నించారు. టూరిస్టుల్లా వచ్చిపోయే నాయకులను నమ్మవద్దని అన్నారు. నాలుగు సార్లు తాను ఎమ్మెల్యేగా చేశానని, అభివృద్ధి అంటే తన ద్వారానే జరిగిందని చెప్పుకుంటున్న వనమా వెంకటేశ్వరరావు ఈ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గం పూర్తిగా అభివృద్ధి చెందాలి కదా... ఎందుకు అభివృద్ధి చెందలేదు... ఇంకా సమస్యలు ఎందుకు విలయతాండవం చేస్తున్నాయని అన్నారు. కొత్తగూడెంలోని దళిత సంఘాలు పోటీలో ఉన్నా నాకు మద్దతు ఇవ్వడం



చాలా సంతోషకరమైన విషయం అన్నారు. ఈ నెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కంకికొడవలి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. దళిత సంఘాల ఐక్యవేదిక ప్రతినిధి పూనపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ... కొత్తగూడెం నియోజకవర్గం దళిత వర్గాలు కాంగ్రెస్, సీపీఎం, టీడీపీ, టీజేఎస్, ప్రజావంతా పార్టీలు బలపరుస్తున్న సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావుకు మద్దతు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐజిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, దళిత నాయకులు బండెల నరసయ్య, ఆంతోటి నాగేశ్వరరావు, మందా హనుమంతు, గిద్ద వరంజ్యోతి, గుండా రమేష్, తుంపురు వీరస్వామి, భూపతి అశోక్, బొంకూరి పరమేష్, సలిగంటి శ్రీనివాస్, బత్తుల సురేష్‌లు పాల్గొన్నారు.




## తాతను గెలిపించాలని మనుమరాలి ప్రచారం

కొత్తగూడెం, నవంబర్ 20 - (ప్రభాతవార్త):



తన తాత అయిన వనమా వెంకటేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మనుమరాలు డాక్టర్ వనమా అలేఖ్య సోమవారం ప్రచారం చేశారు. కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో వాకర్స్‌ను కలుసుకొని కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని, కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని కోరారు.

## బీఆర్ఎస్‌తోనే కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కారం

చుంచుపల్లి, నవంబర్ 20 - (ప్రభాతవార్త):



మండలంలోని రుద్రంపూర్, గౌతంపూర్, ధన్బాద్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతాయని నాయకులు అన్నారు. కేసీఆర్ సంక్షేమ పథకాలు తెలంగాణ మొత్తం అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఈ మేరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 40 సంవత్సరాలు కమ్యూనిస్టు పార్టీ పనిచేసి అనేకమైన పోరాటాలు చేసి జైలు జీవితాన్ని కూడా లెక్కచేయని వ్యక్తి కేసీఆర్ సంక్షేమ పథకాలు తెలంగాణ మొత్తం అభివృద్ధి జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీలో చేరారని అన్నారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలైన బడుగు బలహీన వర్గాల అభ్యుదయ భవిష్యత్తు కోసం బాగుపడాలన్నా బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. గుత్తుల సత్యనారాయణ, రుద్రంపూర్ సర్పంచ్ గుమ్మడి సాగర్, ధన్బాద్ సర్పంచ్ రాందాస్, జిల్లా నాయకులు రాజేంద్రప్రసాద్, ధన్బాద్ ఉప సర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## మోసం చేసిన కేసులో ముగ్గురికి జైలు శిక్ష

కొత్తగూడెం లీగల్, నవంబర్ 20 - (ప్రభాతవార్త):

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మోసం చేశారని జైలు శిక్ష జరిమానా విధిస్తూ మొదటి అదనపు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సుచరిత సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి... 2015 జూన్ 12వ తేదీన కార్‌లో ముగ్గురు వ్యక్తులు కేజీబీవీలో ప్రవేశించి ఇన్వెస్టిగేషన్ బ్యూరో హైదరాబాద్ నుంచి వచ్చామని, కారులో మరో ఇదనదరు ఉన్నారని, రికార్డు చెకింగ్‌కు వచ్చామని, అకౌంట్స్ చూపించమని ఆడిట్ చేద్దామన్నారు. రికార్డులు చూసి రికార్డులను అన్ని తప్పులు ఉనాయని, తనను బయటకు పిలిచి రిపోర్టు పెడితే నీ ఉద్యోగం పోతుందని బెదిరించి భయభ్రాంతులకు గురి చేసి తను ఆలోచించుకునేలోపు వారి కారులో కొత్తగూడెం తీసుకెళ్లి రూ.10 వేలు ఏటీఎం నుంచి డ్రా చేయించి తీసుకున్నారు. ఈ విషయం ఎవరికైనా చెప్తే ఇబ్బందులకు గురి చేసానతమని బెదిరించి వెళ్లిపోయారు. ఈ విషయమై స్పెషల్ ఆఫీసర్ మారేడు పద్మజ జూలూరుపాడు పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై నరసింహారావు కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి ఎస్సై శ్రీనివాసరావు దర్యాప్తు అనంతరం కామేపల్లి మండలం గోవిందాల గ్రామానికి చెందిన హర్యూర్ సత్రం, గుగులోత్ చంద్రు, సుజాతనగర్ మండలం సీతంపేటకు చెందిన బానోత్ ప్రశాంత్‌లపై కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఆరుగురు సాక్షుల విచారణ అనంతరం ముగ్గురిపై నేరం రుజువు కాగా రెండు సంవత్సరాలు జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

## ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు

**సిఐ శివ ప్రసాద్**

పినపాక, నవంబర్ 20, (ప్రభాతవార్త)

ఓటర్లను స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలని, ఎన్నికల నిబంధనలు ఉల్లఘించకుండా అభ్యర్థులు ప్రచారం నిర్వహించాలని ఇ.బయ్యారం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శివ ప్రసాద్ కోరారు. మండల పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద ఆయన సోమవారం మాట్లాడారు. మండలంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పక్బంధీ చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఉదయం 6 నుంచి రాత్రి 10 వరకు మాత్రమే ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అభ్యర్థులు ఎ న్నికల కమిషన్ నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, ప్రవర్తనా నియమావళిని అధిగమించ కూడదని, ఓటర్లకు నగదు, మద్యం, ఇతర వస్తువులు పంపిణీ చేస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఓటర్లు తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు.

## వానాకాలం వరికోతలు ప్రారంభం

**-కోతకు యంత్రాలపైనే ఆధారపడుతున్న రైతన్నలు**

అశ్వాపురం,నవంబర్20,(ప్రభాతవార్త)



మండలంలో వానాకాలం వరికోతలు ప్రారంభమయ్యాయి. మండలంలో అతిపెద్ద సాగునీటి వనరైన కాకతీయుల కాలంనాటి తుమ్మలచెరువు గొల్లగూడెం సమీపంలోని శనగచెరువు అవ్వాపురం సమీపంలోని చింతలచెరువు తీగలచెరువు జగ్గారం సమీపంలోని బూడిదచెరువు మిట్టగూడెం సమీపంలోని ఎర్రబొక్కల చెరువు కుమ్మరిగూడెం పాములపల్లి ఎత్తిపోతల పథకం మరియు చిన్నచిన్న చెరువులు కుంటలకింద సుమారు 9000ఎకరాలలో రైతులు వానాకాలం వరినాట్లు వేశారు.వాటిలో ముందుగా నాటిన వరి కోతలకు వచ్చాయి.వ్యవసాయ కూలీల ద్వారా వరికోత నూర్పిడి అధిక వ్యయప్రయాసాలతో కూడుకున్నందున రైతులు యంత్రాలకే మొగ్గు చూపుతున్నారు.ఇప్పటికీ తుమ్మలచెరువులో 15అడుగుల నీరు వున్నందున యాసంగిసాగుకు ఊరవాయ కాలువ కిందవున్న రెండువేల ఎకరాలకు సాగునీరు ఇచ్చేందుకు తుమ్మలచెరువు ఆయకట్టు కమిటి సభ్యులు సన్నాహాలు చేస్తున్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ వితరణ

కరకగూడెం,(ప్రభాతవార్త)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం వలస ఆదివాసీ గ్రామం నీలాద్రిపేట ఎంపిపిఎస్ పాఠశాల విద్యార్థులకు ఏ నాగరాజు, శైలజ (హైదరాబాద్) వారి సహకారంతోఆధార్ సంస్థ ఆద్వర్యంలో సోమవారం స్కూల్ విద్యార్థులకు 21 స్కూల్ బ్యాగులు,76 నోట్‌బుక్స్‌పెన్నులు,¬ ఎన్సిల్స్, చాక్‌మర్, ఎరేజర్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఆధార్ సంస్థ వ్యవస్థాపకులు తోలెం రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజు స్కూల్‌కు వచ్చి చదువుకోవాలని చదువు ఎంతో విలువైనదని విద్యార్థులను స్కూల్ వచ్చేవిదంగా తల్లి దండ్రులకు ప్రోత్స హించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం భద్రాద్రి జిల్లా కార్యదర్శి,గొగ్గెల ఆర్యోదొర పాఠశాల ఉపాధ్యాయులు మలకం కుమార స్వామి గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష

కొత్తగూడెం లీగల్, నవంబర్ 20 - (ప్రభాతవార్త):

పోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి (స్పెషల్ జడ్జి పోక్సో) ఎం. శ్యాంశ్రీ సోమవారం తీర్పు చెప్పారు. పాల్వంచ రూరల్ మండలం నాగారం గ్రామానికి చెందిన ముత్యాల అనిల్‌కుమార్ 2019 అక్టోబర్ 20న మైనర్ కూతురు తన ఇంటి పక్కన ఖాళీ స్థలంలో ఆడుకుంటుండగా నాగారంకు చెందిన బొర్ర వెంకట్ మైనర్ బాలికకు చాక్లెట్ ఇస్తానని, మాయమాటలు చెప్పి, జామాయిల్ తోటలోకి తీసుకొని వెళ్లి అసభ్యంగా ప్రవర్తించేందుకు ప్రయత్నం చేస్తుండగా అదే గ్రామానికి చెందిన తిరుపతి చూసి తన భార్యకు చెప్పగా వెంటనే వెళ్లి చూడగా వెంకటి భయంతో పారిపోయాడని పాల్వంచ రూరల్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఏఎస్సై శ్యామ్సన్‌రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అప్పటి ఎస్సై కే.శ్రీధర్ దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్షుల విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో ఐదు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు రూ.5 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

# పల్లెలు మెరవాలి... ప్రగతి ఆగొద్దు..

- వనమాకు పట్టం కట్టండి...
- అభివృద్ధి ఓటేయ్యండి...
- తెలంగాణ గొంతుక కేసీఆర్...
- బీఆర్ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం
- ఎన్నికల ప్రచారంలో వనమా వెంకటేశ్వరరావు



**కొత్తగూడెం, నవంబర్ 20 – ప్రభాతవార్త:** అభివృద్ధి ప్రధాతను పేద ప్రజల ఆపద్భాంధవుడను.. పిలిస్తే పలికే నాయకుడను ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న తనకు ఓటేసి పట్టం కట్టాలని కొత్తగూడెం నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పాల్వంచ మండల పరిధిలోని యానంబైలు, కిన్నెరసాని, పూసలతండా, కోడిపుంజుల వాగు, పుల్లాయిగూడెం,పునుకుల, బంజారాకాలనీ, కరకవాగు, సీతారాంపట్నం, ఎస్సీ కాలనీ, ప్రియదర్శిని కాలనీల్లో విస్రత ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారాన్ని నిర్వహించేందుకు వెళ్లిన వనమా వెంకటేశ్వరరావుకు ప్రరజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలతో, నృత్యాల మధ్య తోడుకొని వెళ్లగా వివిధ ప్రాంతాల్లో జరిగిన సభల్లో వనమా మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి అగొద్దంటే బీఆర్ఎస్ గెలవాలన్నారు. ప్రగతిని గెలిపించాలని, తద్వారా పల్లెలు మెరుస్తాయన్నారు. అభివృద్ధిని చూసి ఓటేయాలని పిలుపునిచ్చారు. మోసపూరితపు మాయ మాటలతో డబ్బు సంచులతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న పార్టీలను నమ్మవద్దని సూచించారు. బీఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్ర



అభివృద్ధి అని తెలంగాణ గొంతుక అయిన కేసీఆర్ తిరిగి మూడోసారి సీఎం కావాలని, అందుకు తనకు ఈ నియోజకవర్గం నుంచి గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలు ఆశీర్వదిస్తే... మరొక అయిదేళ్ళు సేవ చేస్తా

-పాలేరు అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి వెల్లడి

**నేలకొండపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్తః** ప్రజలు ఆశీర్వదిస్తే... మరొక అయిదేళ్ళు సేవ చేస్తానని పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. పేదల జీవితాలలో వెలుగులు నింపేది బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో మాత్రమేనని ఆయన చెప్పారు. సోమవారం బుద్దారం, కొంగర, కట్టుకాచారం, అప్పలనర్సిం హపురం, బైరవుని పల్లి, చెరువుమాధారం, రాయగూడెం గ్రామాలలో ఆయన పర్యటించారు. ఆయా గ్రామాలలో బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. వివిద రాజకీయ పార్టీలకు చెందిన పలువురు కందాళ



ఉపేందరరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా జరిగిన సభలలో కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంతో ముందుకు వెళుతుందన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో అమలు చేయని పథకాలను బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తోందని ఆయన చెప్పారు. ప్రజల గురించి ఆలోచించే ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని ఆయన అన్నారు. గతంలో ఐదేళ్ళు ఎంపిగా ఉండి ఒక్క పని కూడా చేయని వ్యక్తి ఈరోజు గొప్పలు చెబుతున్నాడని ఆయన విమర్శించారు. ఎవరు పని చేస్తారో, ఎవరు అందుబాటులో ఉంటారో ప్రజలకు తెలుసునని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, పైనంపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, బుద్దారం గ్రామ సర్పంచ్ సామినేని శిరీష, బిఆర్ఎస్ జిల్లా నాయకులు యాతాకుల భాస్కర్, జీవన్‌కుమార్, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కోటి శ్రీనివాసరావు, కుండా శ్రీనివాసరావు, సామినేని వాసు పాల్గొన్నారు.

# దుర్మార్గపు పాలనను సాగనంపుదాం



-కొత్తగూడెంను సన్‌స్ట్రోక్ నుంచి కాపాడుకుందాం
- ప్రచారంలో కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, నవంబర్ 20 – ప్రభాతవార్త:** ఒక్కసారి అవకాశం ఇవ్వండి... ఇది నాకు ఆఖరి అవకాశం.. మరోసారి ఎన్నికల్లో నిలబడనూ... అంటూ ప్రజలకు మాయమాటలు చెప్పి నమ్మించి ప్రాణాలతో చెలగాటం ఆడుతన్న దుర్మార్గపు పాలనకు చెరమగీతం పాడాల్సి న అవసరం ఆసన్నమైందని, కొత్తగూడెం నియోజకవర్గాన్ని సన్ స్ట్రోక్ నుంచి కాపాడుకోవాల్సి న బాధ్యత మనందరిపై ఉందని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ , సీపీఎం, టీజేఎస్, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీలు బలపర్చిన సీపీఐ అభ్యర్థి కూనంనేని ఎన్నికల ప్రచారం సోమవారం చుంచుపల్లి మండలంలోని ఎస్‌సీబీ నగర్, మేషన్ కాలనీ, టూ ఇంక్లైన్, ఫోర్ ఇంక్లైన్, నాగయ్యగడ్డ, చిట్టిరామవరం, 14 నంబర్, రామవరంతో పాటు పలు ప్రాంతాల్లో సాగింది. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి హారతులు పట్టారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ... ప్రశాంతతకు మారుపేరుగా ఉన్న కొత్తగూడెం నియోజకవర్గాన్ని గత కొంత కాలంగా అశాంతి రాజ్యమేలుతోందన్నారు. పేదోడి దారులు, దొంగ లు, ద్రోహులు, హంతకులు ఇష్టాను సారంగా వ్యవహరిసూనత భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడానడరు. ఈ రాబంధులను తుడిచిపెట్టే గాలివాన మిత్రపక్షాలు బలపర్చిన సీపీఐ రూపంలో వస్తోందని, వారు కనిచూపు మేరకు కూడా కనిపించకుండా కొట్టుకుపోవడం ఖాయమన్నారు. నియోజకవర్గ ప్రజలు మార్పును కోరుకుం టున్నారని, అరాచక మూకల చేతుల్లో నుంచి నియోజకవర్గాన్ని రక్షించే వారి వైపు చూస్తున్నా రని అన్నారు. నియోజకవర్గంలో ఘోరాలు, నేరాలు జరుగుతున్నప్పటికీ ప్రజా రక్షణ పట్టని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రబుద్దులకే పదవులు కట్టబెట్టే ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని, ఆరు గ్యారెంటీలు నూటికి నూరు పాళ్లు అమలు చేసి తీరుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, మునిగడప పద్మ, బానోతు శ్రీనుతో పాటు కార్యకర్తలు అభిమానులు



# సంక్షేమ పాలన బీఆర్ఎస్‌తోనే సాధ్యం

కాంగ్రెస్ నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరిక

పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే రేగా కాంతారావు

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 20ః** అన్ని వర్గాలకు సంక్షేమ పాలన బీఆర్ఎస్‌తోనే సాధ్యమని పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండల



బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ సహకారంతో పినపాక నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలే తమకు శ్రీరామరక్ష అని అన్నారు. ప్రతి ఇంటికి బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు క్యూకడుతున్నారని అన్నారు. తొలుత పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కో-ఆర్డినేటర్ గురజాల గోపి ఆధ్వర్యంలో 300 మంది మహిళలతో పాటుపెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వీరితోపాటు ఇల్లందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కో-ఆర్డినేటర్, అశ్వాపురం ఎంపీటీసీ, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పోరెడ్డి విజయలక్ష్మి, మణుగూరు ఎస్టీ సెల్ అధ్యక్షులు కిషన్‌నాయక్‌లు రేగా సమక్షంలో బీఆర్ఎస్‌పార్టీలో చేరగా ఆయన అందరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పినపాక ఎన్నికల ఇంచార్జీ కోనేరు సత్యనారాయణ(చిన్ని) పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పరీవాహక పోలింగ్‌స్టేషన్లను సందర్శించిన డీఎస్పీ

**అశ్వాపురం,నవంబర్20,ప్రభాతవార్త.**



ఈ నెల 30న సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో మండలంలోని మావోయిస్టు ప్రభావిత గోదావరి పరీవాహక ప్రాంతాలలోని పాములపల్లి కుమ్మరిగూడెం అమ్మగారిపల్లి పోలింగ్ స్టేషన్లను సోమవారం మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రాఘవేంద్రరావు సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు స్వేఛ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని,ఎలాంటి ప్రలోభాలకు గురికావొద్దని ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే 100కు కాల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం సీఐ రవీందర్ పాల్గొన్నారు.




# బిఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలు అభివృద్ధి

## విప్ రేగా కాంతారావు

పినపాక, నవంబర్ 20, ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ అభివృద్ధి జరిగిందని పినపాక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతారావు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గోవిందాపురం, తోగ్గూడెం, గోపాలరావుపేట, పినపాకవ గడ్డంపల్లి, నారాయణపురం, బోటిగూడెం, బందాగిరి నగరం, మడతన కుంట, సీతంపేట, ఉప్పాక, పెంటన్నగూడెం, బొమ్మరాజుపల్లి, ఏడూళ్ల బయ్యారం, ఎల్చిరెడ్డిపల్లి, పాతరెడ్డిపాలెం, గ్రామాల్లో పర్యటించారు. విప్‌రేగా కాంతారావుకు ప్రజలు పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. పలు ఆలయాల్లో ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో తెలంగాణ ప్రజలకు సిఎం కెసిఆర్ ఇచ్చిన భరోసా అన్నారు. ఇంటింటికి మంచినీళ్ళ,



ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బంధు ఇస్తున్న ఏకైక రాష్ట్ర తెలంగాణయే అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్య పెట్టే మాయ మాటలతో గ్రామాలకు వస్తున్నారని వారిని నమ్మవద్దని అన్నారు. బిఆర్ఎస్ అమలు చేసిన పథకాలతో పేదల జీవితాలతో వెలుగులు నిండాయని అన్నారు. సిఎం కేసిఆర్ సహకారంతో పినపాక నియోజకవర్గం రూపు రేఖలు మారిపోయానని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోం తనను గెలిపించాలని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డి, ఎంపిపి గుమ్మడి గాంధీ,



ఆత్మకమిటీ చైర్మన్ పొనుగోడు భద్రయ్య, పిఎసిఎస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు రవి శేఖర్ వర్మ, భక్తుల వెంకటరెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దొడ్డ శ్రీనివాసరెడ్డి, ఎంపిటీసీల సంఘం మండలాధ్యక్షులు చింతపంటి సత్యం, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్, స్థానిక సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు దాట్ల వాసుబాబు, బొలిశెట్టి నరసింహారావు, రాయల బాబు, బెడద సురేందర్, బుల్లిబాబు, కొండేరు నాగభూషణం, పటేల్, కామేశ్వరరావు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పొంగులేటికి తెలంగాణ ఉద్యమ ఫోరమ్ మద్దతు

ఖమ్మం, నవంబర్ 19, ప్రభాతవార్త

పాలేరు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మద్దతుగా సోమవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అనేక సమావేశాల్లో డాక్టర్ కె.వి.కె మాట్లాడుతూ రెండు సార్లు కెసిఆర్‌కు అవకాశం ఇచ్చినా ఉద్యమకారుల ఆశయాలు నెరవేర్చలేదన్నారు.పరిపాలనను కెసిఆర్ గాలికి వదిలేసి ఫామ్ హౌస్‌కే పరిమితమయ్యాడన్నారు. దీంతో ఉద్యమకారుల ఏ ఆశయం కోసం అయితే పోరాడారో వారి ఆశలు ఏ ఒక్కటి కూడా నెరవేరలేదన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ఎంతగానో సహకారం అందించిన సోనియాగాంధీకి ఈ సారి ఎన్నికల్లో పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించి సోనియాగాంధీ గిఫ్ట్ ఇవ్వాలన్నారు. జిల్లాలో సీతారామ ప్రాజెక్టు ఇంకా పూర్తి కాలేదని, ప్రాజెక్టును అనుకున్న సమయానికి పూర్తి అయితే ఈ ఏడాది నుంచే గోదావరి నీళ్లు వచ్చి పంటలు పండేవి అన్నారు. కెసిఆర్ నిర్లక్ష్యం వల్లనే సీతారామప్రాజెక్టు ఆలస్యం అవుతోందన్నారు. మరోసారి మోసం చేసేందుకే ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలో పాలమూరు- చేవెళ్ల ప్రాజెక్టు గురించి మాట్లాడుతున్నారని, కెసిఆర్ మళ్లీ వస్తే ఈ రెండు ప్రాజెక్టులు సకాలంలో పూర్తి కావన్నారు. వీటిని సకాలంలో పూర్తి చేసి రైతులకు సాగు నీటిని అందించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. అంతే కాకుండా రైతులకు రైతుబంధు కింద ఎకరాకు రూ.15 వేలు హామీ ఇచ్చిందన్నారు. అలాగే మహిళలకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణం, గ్యాస్ రూ.500లకే వంటి పథకాలను అమల చేస్తామని హామీలు ఇచ్చిందన్నారు. కెసిఆర్ వివిధ పథకాలు పేరుతో రాష్ట్ర ఖజానాను దోపిడీ చేశారన్నారు. లిక్కర్, కాళేశ్వరం ప్రాజెక్టు, హరితహారం, మిషన్ భగరథ, మిషన్ కాకతీయలో విపరీతంగా దోపిడీ జరిగిందన్నారు.వీటి ద్వారా లక్షాలాది కోట్ల రూపాయ దోపిడీ జరిగి, రాష్ట్ర ఖజానా ఖాళీ అయి ఐదు లక్షల కోట్ల రూపాయల రుణం రాష్ట్రంపై పడిందన్నారు. ఈనెల 30న జరిగే పోలింగ్‌లో పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఓటే వేసి గెలిపించాలని కోరారు.ప్రతి ఉద్యమకారుడు ఒక్కొక్కరు పది ఓట్లు చేతి గుర్తుపై వేయించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరమ్ స్టీరింగ్ కమిటీజిల్లా కన్వీనర్ బచ్చాల పద్మాచారి, నాయకులు భూక్యా రాంబాబునాయక్, భూక్యా శ్రీనివాస్‌నాయక్, భట్టు రాజేందర్ నాయక్,బెల్లంకొండ నాగేశ్వరరావు, యాదగిరిచారి, సంగయ్య, సైదులు,, దొడ్డా శ్రీనివాసరెడ్డి, షేక్ మస్తాన్ తదితరులు మాట్లాడారు.



# వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం వైభవోపేతంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం అర్చకస్వామి అమరవాది గోపాలకృష్ణమాచార్యులు కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# జాతీయస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుల ఎంపిక

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

హైదరాబాదులో అక్టోబర్ నెలలో జరిగిన రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన ముగ్గురు క్రీడాకారులు బంగారు పథకాలు సాధించగా వారు ఇప్పుడు ఈనెల 22 నుంచి 26 వరకు బెంగళూరులో జరిగే జాతీయ స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు ఎంపికైయ్యారు. ఈ ఎంపికైన మాస్టర్స్ 2 విభాగంలో 73 కేజీల విభాగంలో మహంతి వెంకట కృష్ణాజీ(సుధా జువెలర్స్ అధినేత) మాస్టర్ 1 విభాగంలో 105 కేజీల విభాగంలో గుగులోతు శోభన్ నాయక్(ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ ఆఫీసర్) మాస్టర్ 4లో 105 విభాగంలో గాలి రామ్మోహన్‌రావు ఎంపికైనట్లు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు. ఈ ఎంపికై క్రీడాకారులు గతంలో జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో కూడా సత్తా చాటినట్లు తెలిపారు. ఈ ఎంపికైన



క్రీడాకారులను, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, క్రీడా సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు, గ్రీన్ భద్రాద్రి టీం, భద్రాచలం పట్టణ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి గోడపత్రికలు ఆవిష్కరణ



## -ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో డిశంబర్ 13వ తేదీ నుండి జనవరి 02 వరకు నిర్వహించే శ్రీవైకుంఠ ఏకాదశీ ప్రయుక్త అధ్యయనోత్స వములకు సంబంధించిన గోడ పత్రికలు (వాల్‌పోస్టర్)లను భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల చేతులమీదుగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమా దేవి ఆవిష్కరించారు. సోమవారం పాల్వంచ లోని కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ప్రియాంక ఆలను దేవస్థానం కార్య నిర్వహణాధికారి ఎల్.రమాదేవి, దేవస్థాన అధికారులు, అర్చకస్వాములు మర్యాద పూర్వకంగా కలిసి గోడ ప్రతికలను ఆవిష్క రించి శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజ శారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు వేదాశీర్వచనం అందజేశారు.

# శ్రీ అభయ ఆంజనేయ దేవస్థానంలో రుద్రహోమం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



నగరంలోని ము స్తాఫానగర్ ప్రాంతం శ్రీ రాంనగర్ రోడ్ నెం.9లో గల అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో కార్తీక సోమవారంను పు రస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో రుద్రా భిషేకముల, రుద్రహోమం, భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందించారు. రుద్రాభిషేకములు ప్రతిరోజు నిర్వహించబడతాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కమిటీ మెంబర్స్ తెలియజేశారు.




## పీఎల్‌వోకు ఓటర్‌స్లిప్ పింపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 20:*



ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సోమవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ పీఎల్‌వో-104 భాగ్యలక్ష్మికి తన ఓటు హక్కును వినియోగించుకోను టకు ఓటర్ స్లిప్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో రాఘవరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభినందనలు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 20:*



మణుగూరు, అశ్వాపురం మండలాలకు చెందిన విద్యార్థులు ఇటీవల చెన్నైలో జరిగిన ప్రిమియర్ లీగ్ కటా చాంపియన్‌షిప్‌లో ప్రథమస్థానంలంలో నిలిచినట్లు సోమవారం తెలిపారు. పుసులూరి కావ్య, రేగళ్ల భార్గవి, అద్దంకి చరణ్, తోడేటి వైష్ణవి, ఐలాపురం జాహ్నవి, అర్జున్‌నాయక్, మనస్వీ, పుసులూరి షణ్ముఖసాయిలకు సీనియర్ కరాటే మాస్టర్ మురగన్ కరాటే శిక్షణను ఇస్తున్నట్లు వీరికి ఇంద్రాల శ్రీధర్, జి, శేఖర్, పి. వాసులతో పాటు పలువురు అభినందనలు తెలిపారు.

## మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 20:*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని బెస్తగూడెం గ్రామంలో హెల్త్‌క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో డాక్టర్ శివకుమార్ గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది రాంప్రసాద్, శైలజ, రవి, రాధ తదితరులు పాల్గొన్నారు.

## చుక్కారామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి

*పాలకుర్తి, నవంబరు 20 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలో డాక్టర్ చుక్కా రామయ్య జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి సుదర్శన్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. వందేమాతరం రవీంద్ర, నాగమల్లు సీవ మహీంద్రా యూనివర్శిటీ లా కాలేజీ డీన్ మాడభూసి శ్రీధర్, మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు ఈవీఎం యంత్రాల ఎఫ్ఎల్‌సి నిర్వహణ

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు అదనంగా కేటాయించిన ఈవీఎం యంత్రాలను ఎఫ్ఎల్‌సి (ఫస్ట్ లెవల్ చెకింగ్) ఈసీఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం గోదాం కేంద్రం వద్ద అదనపు ఈవీఎం మిషన్ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎం యంత్రాలపై ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా ప్రక్రియ జరుగుతుందని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా ఈవిఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈవీఎం ఫస్ట్ లెవెల్ చెకింగ్ ముగిసిన తర్వాత 1000ఓట్లతో మాక్ పోలింగ్ నిర్వహిస్తామని, అప్పుడు కంట్రోల్ యూనిట్‌లో వచ్చిన ఓటు వివరాలు వివి పాట్ స్లిప్పుల వివరాలను చెక్ చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, భూపాలపల్లి ఆర్డీఓ రమాదేవి, సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవాఖానలపై ప్రజలకు నమ్మకం కలిగించాలి

*మరిపెడ, నవంబర్20,ప్రభాతవార్త*



ప్రభుత్వ దవాఖానలపై ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా ప్రజలకు సేవ చేయాలని జిల్లా వైద్యాధికారి అంబరీశ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం మున్సిపాలిటి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను, వైద్యుల హాజరుపట్టికను, ఓపి రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దవాఖానలో వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ పరిశీలనలో తొర్రూరు ఉప వైద్యాధికారి డాక్టర్ మురళీధర్, స్థానిక వైద్యాధికారి ప్రవీణ్, సిబ్బంది కృష్ణార్జునరావు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వాహణలో అధికారుల విధులే కీలకం

*నర్సంపేట, నవంబర్ 20, ప్రభాతవార్త*



అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణలో అధికారుల విధి నిర్వాహణే కీలకంగా ఉంటుందని ప్రతి ఒక్కరు ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రావీణ్య అన్నారు. సోమవారం బిట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ సెంటర్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల విధులు కీలకమని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సూచనలు పాటిస్తూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటకు అధికారులు కృషి చేయాలన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన శిక్షణలో 342మందికి గాను 336మంది హాజరయ్యారు. శిక్షణ అనంతరం పోలింగ్ స్టేషన్ ఏర్పాటు, ఈవీఎంలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి కృష్ణవేణి, ఏఆర్వో విశ్వప్రసాద్‌లు ఉన్నారు.

## ఓటు గోప్యత పాటించి 12డి ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ఓటు గోప్యత పాటించి ఇంటి వద్ద నుంచి వేసే 12డి ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం భూపాలపల్లి ఐడిఓసిలో ఇంటి నుంచి నిర్వహించే పోలింగ్ ప్రక్రియపై సంబంధిత అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..దివ్యాంగులకు, 80ఏండ్లు పైబడిన వృద్ధులకు భారత ఎన్నికల కమిషన్ ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని, భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునేందుకు 137మంది దరఖాస్తు చేసుకున్నారని, వారి కోసం ప్రత్యేకంగా 3 ఎన్నికల పోలింగ్ బృందాలు ఏర్పాటు చేశామన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో ఓటరు గోప్యత పాటించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇంటి నుంచి ఓటు స్వీకరించే షెడ్యూల్ వివరాలు పోటీ చేసే అభ్యర్థులకు తెలియజేయాలని, వారి ఏజెంట్‌లు సైతం బృందాలతో ఇంటి వద్దకు వెళ్లవచ్చని అన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో ఓటర్‌కు గోప్యత ఉండే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఓటర్ ఓటు హక్కు వినియోగించుకునే సమ యంలో ఎవరి ఒత్తిడికి గురి కాకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకో వాలన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో 23మంది ఎమ్మెల్యే అభ్య ర్థులుగా పోటీ చేస్తున్నారని, అవస రమైన బ్యాలెట్ పత్రాలతో ప్రిసైడింగ్ అధికారి, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి, పోలీసు అధికారులతో బృందంగా వెళ్లి ఓటు హక్కు స్వీకరించడం జరుగు తుందని, ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు స్వీకరించే ప్రక్రియను పూర్తి స్థాయిలో వీడియో రికార్డింగ్ చేయాలన్నారు. నవంబర్ 21నుంచి నవంబర్ 23వరకు 3బృందాలు 3రూట్లలో ప్రయాణించి 137మంది ఓటర్ల ఇంటి వద్ద నుంచి వారి ఓట్లు సేకరించాలని అన్నారు. నవంబర్ 21నుంచి నవంబర్ 23వరకు 3బృందాలు 3రూట్లలో ప్రయాణించి 137మంది ఓటర్ల ఇంటి వద్ద నుంచి వారి ఓట్లు సేకరించాలన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, భూపాపల్లి రిటర్నింగ్ అధికారి తహశీల్దార్లు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలన సక్కగుంటే టీడీపీ ఎందుకు పెడతారు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ వచ్చిన అనంతరమే అభివృద్ధి పథంలో ముందుందని సీఎం కేసీఆర్ అన్నారు. సోమవారం జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ సమీపంలోని ఛాగల్లులో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 50ఏళ్ల కాంగ్రెస్ పాలన సక్కగుంటే తెలుగుదేశం పార్టీ ఎందుకు పెడతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 24గంటల కరెంటు వద్దు మూడుగంటలు చాలు అని, 10హెచ్‌పీ మోటార్లు పెట్టాలి. రైతుబంధు వృదా అంటున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అధోగతి పాలుచేస్తుందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చాక పెన్షన్ దశల వారీగా పెంచుతామని, ఇప్పటికే అమ్మఒడి ద్వారా ఎంతోమంది గర్భిణీలకు పరీక్షలు నిర్వహించినట్లు, ప్రసూతి అయిన మహిళలకు కేసీఆర్ కిట్లు అందచేశామని తెలిపారు. గ్రామాల్లో తాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు లేవని, సర్పంచ్‌లు కరెంటు బిల్లులు కట్టలేక ఇబ్బందులు పడ్డారని, వాటిని అధిగమించి మిషన్ భగీరథ తీసుకొ చ్చామ న్నారు. రాష్ట్రంలో కరెంటు కష్టాలను పారదో లామని, జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కూడా ఇక్కడి వాడేకావడంతో ఆయనకూడా అభివృద్ధికోసం తనతో కొట్లాడాడని తెలిపారు. కడియం శ్రీహరి ఎంతో అభివృద్ధి చేసే వ్యక్తి అని, మంత్రిగా, ఎమ్మెల్యేగా ఆయన ఎంతో అభివృద్ధి చేశారన్నారు. మిషన్ కాకతీయ చెరువులను మరమ్మతు చేసుకుని చెక్‌డ్యాంలను నిర్మించు కున్నామని, నీటి సదుపాయం భారీగా పెరిగింద న్నారు. ఏరాష్ట్రంలో నైనా ప్రాజెక్టు నీళ్లకు పన్నులు వసూలు చేస్తున్నారని తెలంగాణలో లేవని, సాగునీరు అందించడం తోపాటు రైతుబంధు అమలు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రైతులు మరణిస్తే కుటుం బాలకు ఆసరాగా ఉండేందుకు రైతుబీమా పెట్టామని, ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తున్నా మన్నారు. కడియం శ్రీహరిని అధిక మెజార్టీతో గెలిపించాలని, రాజయ్యకు కూడా సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. సభలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అదనపు బి.యులకు ఎఫ్.ఎల్.సి నిర్వహణ : కలెక్టర్ వెంకట్‌రావు



**సూర్యాపేట, నవంబర్ 20, ప్రభాతవార్త:** జిల్లాకు చేరుకున్న అదనపు బియులను ఈవీఎం గోదాంలో పార్టీల ప్రతిదుల సమక్షంలో ఎఫ్ఎల్‌సి నిర్వహణ చేపట్టామని కలెక్టర్, ఎన్నికల అధికారి ఎస్. వెంకట్‌రావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవీఎం గోదాంలో చేపట్టిన ఎఫ్ఎల్‌సీ అదనపు కలెక్టర్లు సీహెచ్ ప్రియాంక, ఏ. వెంకట్‌రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఆయా నియోజకవర్గలలో పోటీ అబ్యర్థులు ఎక్కువగా ఉన్నందున అదనపు బియులను తెప్పించి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో 12 మంది ఈసీఐఎల్ ఇంజనీర్లతో చేపట్టడం జరిగిందని తదుపరి నియోజకవర్గాలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నుండి సవరాల సత్యనారాయణ, బిజెపి నుండి అబిడ్, కాంగ్రెస్ నుండి కరుణాకర్, బిఎస్‌పి నుండి స్టాలిన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## కురుములు బీఆర్ఎస్ వైపే



**ఆలేరు, నవంబర్ 20, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కురుమ సామాజిక వర్గానికి ఆర్థిక అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తుందని ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుండే సంపత్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ కురుమల ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని ఆలోచనతో దేశంలో ఎక్కడ లేని విధంగా గొర్రెల పంపినీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు కురుమలను పట్టించుకోలేదని, కేవలం ఓటు బ్యాంకు గానే చూశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, సీఎం కేసీఆర్ గొల్ల కురుమలను పెద్దపీట వేశారని కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యే సునీత కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ కుళ్ల సిద్దులు, వార్డు అద్యక్షులు వస్పరి బాలయ్య, జెట్టా బాలనర్స య్య, నియోజకవర్గం యువజన సెక్రటరీ జనరల్ వస్పరి శివ, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం అందజేత



**నూతనకల్, నవంబర్ 29, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన కొమ్ము వెంకటమ్మ అనారోగ్యంతో బాధపడుతూ సూర్యాపేటలోని అమ్మ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఆమెను సోమవారం తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం వారికి పీఎసీహెచ్ చైర్మన్ కనకటి వెంకన్న చికిత్స పొందుతున్న బాదితురాలిని పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, ఆలయ చైర్మన్ కనకటి పల్ల వెంకన్న, ఉపసర్పంచ్ మన్యం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రికెట్ జట్టుకు ఎంపికైన పేట విద్యార్థిని

**సూర్యాపేట, నవంబర్ 20, ప్రభాతవార్త:**

రాష్ట్ర స్థాయి క్రికెట్ జట్టుకు జిల్లా కేంద్రానికి చెందిన కుడకుడ జెడ్‌పీహెచ్ఎస్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని పల్లవి ఎంపికైంది. ఉమ్మడి నల్గొండ జిల్లో టోర్నమెంట్ ఈ నెల 18న సూర్యాపేటలో జరిగింది. మంచి ప్రతిభ కనబర్చి బెస్ట్ బౌలర్‌గా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకుంది. అండర్ 17 బాలికల విభాగంలో రాష్ట్ర స్థాయిలో జరిగే క్రికెట్ జట్టులో విజయం సాధించి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని వ్యాయామ ఉపాధ్యాయురాలు తస్నీరు ప్రమీల, ప్రధానోపాధ్యాయురాలు రమణ, ఉపాధ్యాయురాలు వ్యాయామ ఉపాధ్యాయులు ఆకాంక్షించి అభినందించారు.

## కేటీఆర్‌ను కలిసిన విజయసింహారెడ్డి



**మిర్యాలగూడ, నవంబర్ 20 ప్రభాతవార్త**

రాష్ట్ర అగ్రోస్ అభివృద్ధి సంస్థ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి బారాస రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కె.తారక రామారావును సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్న మంత్రి కేటిఆర్‌ను తన చిన్నకుమారుడు కిర్తినందన్‌రెడ్డితో కలిశారు. విజయసింహారెడ్డి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అయన వెంట పిఏసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, సర్పంచ్ చౌగాని బిక్షంగౌడ్‌లున్నారు.

## వృద్దులు, అంగవైకల్యం వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

–సెక్టోరియల్ అధికారి కోటయ్యయాదవ్



**మిర్యాలగూడ రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త**

గతంలో ఉద్యోగులకు మాత్రమే ఉన్న పోస్టల్ విధానం ఈ సారి ఎన్నికలలో నూతనంగా 80 ఏళ్లుపై బడిన (ఎస్‌విఎస్‌సి), అంగవైకల్యం కలిగిన (ఎవిపిడి) ఓటర్లకు ఇంటి వద్ద నుండి ఓటు వేసే సౌకర్యం కల్పించబడిందని సెక్టోరియల్ అధికారుల సీనియర్ ట్రైనర్ గుడిపాటి కోటయ్యయాదవ్ అన్నారు. సోమవారం అయన మాట్లాడుతూ వృద్దులు, దివ్యాంగులు దరఖాస్తు చేసుకుంటే ఇంటి దగ్గరకే వచ్చి ఎలక్షన్ కమిషన్ ప్రతినిధులు వీడయోగ్రఫీ, మైక్రో అబ్జర్వర్ల పర్యవేక్షణలో ఓటు వేసుకునే వెలుసుబాటును ఎన్నికల సంఘం కల్పించడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియలో ఓటరు అటెస్టేషన్ కొరకు ఫామ్–13 ఎ(పింక్‌కవర్), 13–బి బ్యాలెట్ పేపర్ కవర్ బి(బ్లూకవర్)ఉంటాయన్నారు. అటెస్టేషన్ ఫామ్–13 బి రెండింటిని వేరువేరుగా ఫీల్ చేసి వాటిపైన బ్యాలెట్ పేపర్ క్రమ సంఖ్య రాసి, కవర్‌సి (ఎల్లోకవర్)లో పెట్టి సీల్ చేసి బాక్స్‌లో వేయాల్సి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని వృద్దులు, అంగవైకల్యం ఉన్న వారు వినియోగించుకోవాలన్నారు.




## వంశీ నిర్ణయంతో తమకు సంబంధం లేదు



**ఇల్లందు,అర్బన్,నవంబర20, ప్రబాతవార్త:**

టీడీపీ నియోజవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ తీసుకున్న నిర్ణయానికి మాకు ఏలాంటి సంబంధం లేదని టీడీపీ మండల నాయకులు తెలిపారు.ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ,మరో కొన్ని రోజుల్లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుప ్రకోసం పనిచేస్తామంటు ఏక పక్షంగా నిర్ణయం తీసుకోవటంసరైందికాదన్నారు.కనీసం పార్టీ నాయకులతో సంప్రదించకుండా ఇలా నిర్ణయం తీసుకోవటం అయన ఏకపక్ష నిర్ణయాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.త్వరలో తమ నిర్ణయాన్ని ప్రకటిస్తామని పుట్టా ఉపేందర్, క్లింట్‌రోచ్, సోమయ్య, శ్రీనివాస్, మొగిలి, అరుణా తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు బెయిల్ మంజూరు పట్ల హర్షం

**ఇల్లందు,అర్బన్,నవంబర20, ప్రబాతవార్త:**

తప్పుడు కేసులు నమోదు చేసి జాతీయ టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నెలల తరబడి జైల్లో పెట్టడం సరైందికాదని అది తప్పుడు కేసుఅంటు కోర్టు అయనకు సాధరణ బెయిల్ ఇవ్వటం పట్ల టీఎన్‌టీయుసీ రాష్ట్ర నాయకుడు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ,రాజకీయ దుర్దేశ్యంతో జైల్‌ల్లో పెట్టడాన్ని నిరసిస్తు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆందోళన కార్యాక్రమాలను నిర్వహించి మద్దతు తెలపటం అయన నిజాయితికి నిదర్శనం అన్నారు.రాబోవు ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందని గమనించిన సీఎం జగన్ ఇలాంటి కుట్రకు తెరలేపాడాన్నారు.ఇలాంటి కుట్రలు ఎన్ని చేసిన టీడీపీ గెలుపును అపలేరన్నారు.

## నేటి నుండి ఇంటివద్దనే ఓటింగ్

### దరఖాస్తు చేసుకున్న 174 మంది

***అశ్వారావుపేట రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త:***

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు దివ్యాంగులకు, వయో వృద్ధులకు ఇంటివద్దనే ఓటు వేసే వెసులుబాటు కల్పించిందని అశ్వారావుపేట నియోజకవర్గ ఎన్నికల రిటర్నిం గ్ అధికారి పి రాంబాబు పేర్కొన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇంటివద్దనే ఓటు హక్కు వినియోగించుకునేందుకు గాను నియోజకవర్గంలో మొత్తం 174 మంది దివ్యాంగులు, 80 సంవత్స రాలు పైబడిన వృద్ధులు దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. వీరి ఇంటి వద్దకే 21,22 రెండు తేదీల్లో పోలింగ్ సిబ్బంది వెళ్తారని తెలిపారు. కావున దరఖాస్తు దారులందరూ ఇంటివద్దనే అందుబాటులో ఉండి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## జానయ్యపై దాడి అగ్రకులాల నాయకుల కుట్ర

***పెన్‌పహాడ్, నవంబర్ 20, ప్రభాతవార్త:***

బహుజన బిడ్డ బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్యయాదవ్‌పై దాడి బీఆర్ఎస్, కాంగ్రెస్ అగ్రకులాల నాయకుల కుట్రలో బాగమేనని బిఎస్పీ మండల పార్టీ అద్యక్షులు బొమ్మంగి నాగరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆదివారం రాత్రి ఆత్మకూర్ మండలం గట్టికల్లు గ్రామంలో సూర్యాపేట నియోజకవర్గం బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బహుజన బిడ్డ వట్టే జానయ్యయాదవ్ మీద జరిగిన దాడిని మండల పార్టీ తరపున ఖండిస్తున్నామని అట్టి విషయంలో వెంటనే సూర్యాపేట, జిల్లా ఎస్పీ, ఎన్నికల అధికారి వెంటనే స్పందించి అట్టి వ్యక్తుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్‌పీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శ్రీను, జిల్లా కార్యదర్శి లక్కపాక సైదులు, నియోజకవర్గం అధ్యక్షులు నకిరేకంటి వెంకన్న, జిల్లా నాయకులు ఆవుల అంజయ్యయాదవ్, ప్రధాన కార్యదర్శి కొండమిది బుచ్చిబాబు, మండల నాయకులు మట్టపల్లి శ్రీనివాస్, మామిడి శోభన్‌బాబు, బొల్క లింగయ్య, బొల్లం నాగరాజుయాదవ్, గంగారపు నాగార్జున, పాలే వెంకన్న, కిరన్, దుర్గాప్రసాద్, శాంసన్, రవి, ఉదయ్, నరేస్ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్ర పరిజ్ఞానాన్ని పెంచాల్సిన బాధ్యత అందరిపై ఉంది

### డాక్టర్ మువ్వా రామారావు

**మిర్యాలగూడ, నవంబర్ 19 ప్రభాతవార్త**

శాస్త్రీయ దృక్పధాన్ని అలవర్చుకోవడం ద్వారా సమాజంలో పలు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జనవిజ్ఞానవేదిక నాయకులు డాక్టర్ మువ్వా రామారావు అన్నారు. అదివారం స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో జరిగిన జనవిజ్ఞానవేదిక రాష్ట్ర మహాసభలనుద్దేశించి అయన మాట్లాడుతూ మూఢత్వం నివారణ, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా జనవిజ్ఞానవేదిక పనిచేస్తుందన్నారు. అనంతరం జనవిజ్ఞానవేదిక జాతీయ నాయకులు,డాక్టర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ సామాజిక చైతన్యంతో పాటు శాస్త్రీయ పరిజ్ఞానం లేకపోతే సమాజం అధోగతి పాలవుతుందని, శాస్త్ర పరిజ్ఞానాన్ని పెంచాల్సిన బాధ్యత జనవిజ్ఞానవేదికపై ఉందన్నారు. అనంతరం జనవిజ్ఞానవేదిక రాష్ట్ర కమిటిని ఎన్నుకున్నారు. తెలంగాణ అధ్యక్షులుగా నర్రా రామారావు, ప్రధానకార్యదర్శిగా కందుకూరి సుదర్శన్, కోశాధికారిగా రాజమల్లయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టివిరావు, జెవివి జాతీయ అధ్యక్షులు అనుకూరి శంకరయ్య, డాక్టర్లు మురళీధర్,నాగేశ్వర్‌రావుతో పాటు జె.కొండల్‌రెడ్డి, మియాసత్తార్, గోపాల్‌నాయక్, బేగం, ప్రభాకర్, ఉదయ, రాజరత్నం, భీమార్జున్‌రెడ్డి, విజయలక్ష్మి, కొండమ్మ, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



## భాస్కర్‌రావును గెలిపించాలని సతీమణి ముమ్మరంగా ప్రచారం

### -సీతారాంపురంలో ఇంటింటి ప్రచారం..

**మిర్యాలగూడ, నవంబర్ 19 ప్రభాతవార్త**

మిర్యాలగూడ బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును గెలిపించాలని అయన సతీమణి నల్లమోతు జయ ఇంటింటి ప్రచారం చేపట్టారు. అదివారం దామరచర్ల మండలంలోని వాడపల్లి, రాశికాలనీలో బిఅర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాశి ఎంప్లాయీస్‌కాలనీలో ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకొని అభ్యర్థించారు. బిఅర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలోని అన్ని సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. గత పదేళ్లలో జరిగిన అభివృద్ది సంక్షేమ పథకాలను వివరించారు. ఈనెల 30న జరిగే ఎన్నికలో సిఎం కెసిఅర్ నాయకత్వాన్ని, ఎమ్మెల్యే భాస్కర్‌రావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ..కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కొందూటి మాధవిసిద్దయ్య, ఎంపిటిసి కామేపల్లి అనంతలక్ష్మిశ్రీనివాస్‌రెడ్డి, బిఅర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలోని 42వ వార్డు పరిధిలో గల సీతారాంపురంలో బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును గెలిపించాలని అయన సతీమణి జయ ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకొని కరపత్రాలను పంపిణీ చేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకే ఓటేసి, మరోసారి భాస్కర్‌రావును ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చీదెళ్ల సత్యవేణివెంకటేశ్వర్లు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## అభివృద్ధిని చూసి భాస్కర్‌రావును గెలిపించాలి



### ఇంటింటి ప్రచారంలో మౌలాలి

**మాడ్గులపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో మిర్యాలగూడ నియోజక అభివృద్ధి, అధిక నిధులు తీసుకవచ్చి అభివృద్ధి చేశారని భాస్కర్‌రావు హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని మాడ్గులపల్లి మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు, బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు షేక్ మౌలాలి అన్నారు. మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గెలుపుకోసం మైనార్టీలతో కలిసి ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాలందరికి గులాబీ రంగు జెండా అండగా ఉంటుందని అందరూ ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుకు ముఖ్యమంత్రిగా కెసిఆర్‌కు మూడవసారి ఆశీర్వదించి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు షేక్ ఖాసీం, షేక్ ఇమామ్ ఆలీ, షేక్ సుబాహాని, షేక్ జాని, షేక్ సలీం, షేక్ జరీనాబేగం, ఖాసీంబీ, ఖాదర్‌బీ, జాన్‌బీ,ఉస్సేన్‌బీ, అబ్జాల్‌బీ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష

### ఎంపి బడుగుల లింగయ్యయాదవ్

### బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు

**మాడ్గులపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త:**

తెలంగాణకు ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులు అన్నారు. ఆదివారం మాడ్గులపల్లి మండలంలోని పాములపాడు, పోరెడ్డిగూడెం, చిరుమర్తి, ఆగామోత్కూర్ తదితర గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని గ్రామాలు పట్టణాలు అభివృద్ధి సాధించాలంటే తిరిగి బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. 3గంటల విద్యుత్ సరిపోతుందన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తారా నాణ్యమైన 24గంటల ఉచిత విద్యుత్ అందించే బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేస్తారా ప్రజలు, రైతులు ఆలోచించుకోవాలన్నారు. కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తరువాతనే మిషన్ భగీరథ నీళ్లు, గల్లీగల్లీకి సీసీ రోడ్లతో పాటు అభివృద్ధి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కారు గుర్తుకు ఓటు వేసి ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, పోకల శ్రీవిద్యరాజు, మహ్మద్‌మోసిన్ ఆలీ, పాలుట్ల బాబయ్య తదితరులు పాల్గొన్నారు.



# అశ్వారావుపేట వార్త

## ఓటరు చైతన్యంపై మరకా.. మంచిదే కవితా సంకలనం



***అశ్వారావుపేట రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త:***

స్థానిక కవి, రచయిత డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు సంపాదకత్వంలో ఎన్నికల నేపధ్యంలో ఓటు చైతన్యంపై విద్యార్థులు వ్రాసిన కవిత్వం మరకామంచిదే పుస్తకాన్ని రూపొందించారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల అబ్జర్వర్ గణేష్ ఐఎస్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాంబాబు చేతుల మీదుగా పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అబ్జర్వర్ మాట్లాడుతూ ఓటర్లను చైతన్య పర్చడం కోసం విద్యార్థులచే కవిత్వం వ్రాయించడం, దానిని పుస్తక రూపంలోకి తీసుకురావడం ఎంతో అభినందనీయమని అన్నారు. ప్రతీ ఒక్క ఓటరు తప్పని సరిగా ఓటుహక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ సంకలనంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన 40 మంది విద్యార్థులు తమ కవిత్వాన్ని అక్షరీకరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్, సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక సోమవార పూజలు



***అశ్వారావుపేట రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త:***

కార్తీమమాస తొలి సోమవార పర్వదిన పూజలు అశ్వారావుపేట మండల వ్యాప్తంగా భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ క్రమంలో తెల్లవారుజామున 4గంటల నుండే భక్తులు కార్తీక స్నానాలు ఆచరించి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, కోనేటి



బజార్‌లోని శివాలయం, విఘ్నేశ్వర ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయం, శిరిడిసాయి బాబ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి దీపారాధన కార్యక్రమాలను నిర్వహించారు. శివాలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, పలు ద్రవ్యాలతో అభిషేకాలను జరిపారు. అదే విధంగా నాగులచవితి పురస్కరించుకొని పలువురు భక్తులు నాగేంద్రునికి పుట్టలో పాలు పోసి పూజలు చేసి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. కోనేటి బజార్‌లోని శివాలయంలో డ్రైవర్స్ కాలనీ వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# జిల్లాను నెంబర్‌వన్‌లో ఉంచాలి సభ్యత్వం పెంచాలి




వైరా,నవంబర్20,ప్రభాతవార్త: లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ 320ఈ ఖమ్మం, నల్గొండ జిల్లాల సెకండ్ క్యాబినెట్ మీటింగ్ జిల్లా గవర్నర్ శివప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా మల్టిపుల్ చైర్మన్ తీగల మోహన్‌రావు సమక్షంలో 8 రీజియన్ల సభ్యత్వ వివరాలను కొత్త సభ్యుల వివరాలను జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు అందించారు. జిల్లాలో మొత్తం సభ్యత్వాలు 3959 అని, 320 కొత్త సభ్యులు జిల్లాలో ఐదు క్లబ్‌లు, పది మంది కొత్త సభ్యులను చేర్పించారని, భద్రాచలం, మునగాల, నల్గొండ ఎలైట్ నల్గొండ గెలాక్సీ నల్లఒండ స్టార్స్‌లు కొత్త సభ్యులను చేర్పించారని అన్నారు. ఐదుగురు కొత్త సభ్యులను నల్గొండ ఆదర్శ్ నల్లగొండ డైమండ్ నల్గొండ, పాల్వంచ, కిన్నెరసాని కొత్త సభ్యులు చేర్పించారని తెలిపారు. 8 రీజియన్లలో రీజియన్ వన్‌లో 8 క్లబ్‌లు ఉన్నాయని, 356 మంది సభ్యుల్లో జోన్ వన్‌లో 142 మంది, జోన్2లో 41 మంది, జోన్3లో 173మంది సభ్యులు ఉన్నారని, అలాగే రీజన్‌లో ఏడు క్లబ్‌లు 271 సభ్యత్వాలు ఉన్నాయని, జోన్ వన్‌లో 173, జోన్2లో 98 సభ్యులు ఉన్నారని, అలాగే రీజియన్3లో 11 క్లబ్‌లు, 556 సభ్యులు, జోన్ వన్‌లో 207, టూలో 163, జోన్3లో 186మంది ఉన్నారని తెలిపారు. జోన్ ఫోర్‌లో 346 సభ్యులు 9 క్లబ్‌లలో జోన్1లో 213, జోన్2లో 133 ఉన్నారని తెలిపారు. అదేవిధంగా జోన్ ఫిఫ్త్‌లో 656 మంది సభ్యులు 12 క్లబ్‌లు ఉన్నాయని, జోన్ వన్‌లో369, రెండులో 127 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. జోన్ సిక్స్‌లో 762 మంది సభ్యులు, 11 క్లబ్‌లు ఉన్నాయని, జోన్ వన్‌లో 395 మంది జోన్ 2లో 212, 155 మంది ఉన్నారని తెలిపారు.

జోన్ 7లో 631 మంది సభ్యులు 9 మంది క్లబ్లఉ ఉన్నాయని, జోన్1లో 168, 2లో 361, 3లో 102 సభ్యత్వాలు ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా జోన్8లో 361 మంది సభ్యులు, 9 క్లబ్‌లు ఉన్నాయని, జోన్ వన్‌లో 113 మంది జోన్2లో 188 మంది జోన్3లో 60 మంది ఉన్నారని శ్యామ్‌బాబు పేర్కొనాననరు. అదేవిధంగా జిల్లాలో సభ్యత్వాలు పెంచాలని, జిల్లా నెంబర్ వన్ స్థానంలో ఉంచాలని, క్లబ్‌ల రీజన్ చైర్మన్‌లు జోన్ చైర్మన్ జిల్లాలో ఉన్న క్లబ్‌ల ప్రెసిడెంట్‌కు సూచించారు. డిసెంబర్31లోపు అన్ని క్లబ్‌లు సభ్యత్వాలు పెంచాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫూట్ అంబాసిడర్లు డాక్టర్ కాపా మురళీకృష్ణ, మోత్కూరి మురళీధర్‌రావు, దారా కృష్ణారావు, ఆచవరపు రాఘవరెడ్డి, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వన్ యారాల ప్రభాకర్‌రెడినడ, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 నంబూరి మధుసూదన్‌రావు, జిఎంటి కోఆర్డినేటర్లు జిఎస్టీ కోఆర్డినేటర్ కొండపల్లి రేణుక, ధనుంజయ్, డిస్ట్రిక్ట్ మహిళా కోఆర్డినేటర్ ఎల్‌సిఐఎఫ్ కోఆర్డినేటర్ జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రీడా పోటీలకు పెద్దగోపతి పాఠశాల విద్యార్థులు ఎంపిక





కొణిజర్ల,నవంబర్20,ప్రభాతవార్త: మండల పరిధిలో పెద్దగోపతి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలస్థాయి టగ్ ఆఫ్ వార్ సెలక్షన్స్ లో అండర్17, అండర్ 14 విభాగాల్లో ప్రదీప్, చైతన్య, అనిల్, కార్తీక్, సుప్రియ, దీక్షిత, సంజన, మధుశ్రీ, ఉష, అమూల్య, రాష్ట్రస్థాయికి ఎంపిక కాగా స్టాండ్ బైగా దిలీప్, రాంచరణ్, శ్రేష్ట, పవిత్ర, మనీషా, మేఘన ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.మార్క్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన క్రీడాకారులందరూ బాగా ఆడి, రాష్ట్రస్థాయిలో కూడా రాణించి జాతీయస్థాయికి ఎంపిక కావాలని కోరి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్ రంజాన్‌కు అభినందనలు తెలిపి త్వరలో రాష్ట్రస్థాయిలో టగ్ ఆఫ్ వార్ పోటీలు, మహబూబాద్, జనగామ జిల్లాలో జరుగుతాయని, రాష్ట్రస్థాయిలో కూడా బాగా ఆడి రాణించే విధంగా విద్యార్థులను సిద్ధం చేయాలని, ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటల్లో కూడా రాణించాలని తెలియజేశారు. అభినందనలు తెలిపిన వారిలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కెవిఎల్.నర్సింహారావు, కటారు శ్రీనివాసరావు, ఎన్.శ్రీనివాసరావు, షేక్ ఇస్మాయిల్, జిడిఎస్వీ రమణ, శ్రీధర్‌బాబు, జె.రవి, సాంబచారి, వెంకటేశ్వర్లు, పూర్ణచంద్రరావు, రాంబాబు, ఎస్.అంజనాదేవి, ఎన్.శైలజ, కె.భాగ్యలక్ష్మి, సునీతరాణి, మైబు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలే ..కాంగ్రెస్‌ను అధికారంలోకి తెస్తాయి

### ఎమ్మెల్యే అభ్యర్థి మురళీనాయక్ కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

నెల్లికుదురు,నవంబర్ 20, ప్రభాతవార్త తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఆదరణ పెరిగిందని,వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మానుకోట నియోజవర్గంతో పాటు,తెలంగాణ ప్రజల మద్దతుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని మానుకోట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ అన్నారు.సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని మండలంలోని వావిలాల,శ్రీరాజ్యతండ, బోటిమీదతండ, ఆలేరు,హేమ్లాతండ, రసింహులగూడెం, సంధ్యతండ,బంజర, శ్రీరామగిరి, మునిగలవీడు గ్రామాల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ బడుగు,బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికై కృషి చేస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.2లక్షల రుణమాఫీ చేస్తుందన్నారు. తాను ప్రజల మనిషినని,ప్రజా సమస్యలు తెలుసునని తనను గెలిపిస్తే ప్రజల సమస్య తన సమస్యగా భావించి తీరుస్తామన్నారు.గ్రామాల్లో చేస్తున్న ప్రచారంలో బాగంగా గ్రామాల్లో తిరుగుతుంటే కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతతో అపూర్వ ఆదరణ లబిస్తుందన్నారు.అయా గ్రామాల్లోని ప్రజలు,వివిధ పార్టీల నాయకులు,ప్రజాప్రతినిధులు స్వచ్ఛంధంగా తరలివచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతామంటు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం పట్ల సంతృప్తిని స్తుందన్నారు .మానుకోట బిడ్డగా మీ మురళినాయక్ చేతిగుర్తుపై ఓటువేసి ఆఖండ మోజారిటీతో గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సత్యపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి, కాసం లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర్లు, బాలాజీ నాయక్,వ ప్రభాకర్‌గౌడ్ ,ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.




## శివాలయంలో నిత్యాభిషేకాలు



వైరా,నవంబర్20,ప్రభాతవార్త: చారిత్రాత్మక వైరా శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా మంగళవారం నుండి శివునికి నిత్యాభిషేకాలు నిర్వహిస్తున్నారు. కార్తీకమాసం సోమవారం మొదటి రోజున వైరా శివాలయంలో భక్తులు, గ్రామస్థులు విరివిగా పాల్గొని పూజ నిర్వహించారు. పల్లిపాడు గ్రామంలో ఉన్న శివాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. కార్తీకమాసం సందర్భంగా ఆలయాలను అన్ని రంగుల్లో ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో, వైరా సాయిబాబా మందిరం అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిరోజు అభిషేకాలు జరుగుతున్నాయని ఆలయ పూజలు తెలిపారు. వైరా శివాలయంలో కేతముక్కల సురేష్ ఆధ్వర్యంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల గోత్రనామాలతో ప్రతిరోజు నిర్వహిస్తున్నారు.

## ఇంటికి వచ్చి ఓటు సేకరణ

వైరా,నవంబర్20,ప్రభాతవార్త: వైరా నియోజకవర్గ పరిధిలోని వైరా పట్టణంలో 80 సంవత్సరాలు దాటిన వృద్ధులకు, దివ్యాంగులు ఓటు వినియోగించుకునే ప్రక్రియ మొదలైంది. వైరాలోని 12వ వార్డు రెండో వార్డు తదితర వార్డుల నందు అధికారులు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో ప్రక్రియ నిర్వహించారు. ప్రతి నియోజకవర్గంలో మూడు రోజులు చొప్పున ఈ నెల29 నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ఒకవేళ ఇంటి దగ్గర ఓటర్ లేకపోతే మరో తేది నిర్ణయిస్తామని అధికారులు తెలిపారు.

## ఘనంగా వనసమారాధాన

వైరా,నవంబర్20,ప్రభాతవార్త:



వైరాలో కార్తీకమాస తొలి ఆదివారం కమ్మజన సేవా సమితి ఆధ్వర్యంలో వన సమారాధాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం సమీపంలోని కొల్లి వారి మామిడి తోటలో ఈ వన సమారాధన ఏర్పాటు చేశారు. వైరా, కొణిజర్ల, తల్లాడ, బోనకల్ తదితర మండలాలకు చెందిన వేలాది మంది కమ్మజనులు సమారాధనకు తరలివచ్చారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు పువ్వాడ దుర్గాప్రసాద్, కమ్మజన సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు చింతనిప్పు వెంకటయ్య, చింతనిప్పు రాంబాబు, శ్రీనివాసరావు, గింజుపల్లి జనార్ధన్, కట్టా కృష్ణార్జున్‌రావు, చింతనిప్పు మురళీధర్‌రావు, సుధాకర్, డాక్టర్ కాపా మురళీకృష్ణ, చెరుకూరి కిరణ్, ఉయ్యూరు అప్పారావు, తోటకూర శ్రీకాంత్, పువ్వాడ రాము, మేదరమెట్ల శ్రీనివాసరావు, నిర్వాహకులు పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కోలాహలంగా వనసమారాధన సాగింది. ఎన్‌టిఆర్ విగ్రహం ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు.

# 23, 24,25 తేదీలలో బ్యాలెట్ ఓటింగ్

### నేటి నుండి దివ్యాంగులకు హోమ్ ఓటింగ్

### ఆర్‌ఓ అశోక్ చక్రవర్తి

*సత్తుపల్లి, నవంబర్ 20, (ప్రభాతవార్త):*

ఈనెల 30వ తేదీన జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సత్తుపల్లి నియోజకవర్గంలోని పోస్టల్‌బ్యాలెట్‌లను ఈనెల 23,24,25 తేదీలలో సత్తుపల్లి రిటర్నింగ్ ఎన్నికల అధికారి కార్యాలయానికి వచ్చి ఓట్లు వినియోగించుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి సోమవారం తెలిపారు. నియోజకవర్గంలో పోలింగ్ విధులకు హాజరయ్యే ఉద్యోగులు , పీవోలు, ఏపీవోలు, పోలీసులు మరియు సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, జర్నలిస్టులు, మొత్తం 2600 మంది ఎన్నికల కమిషన్ కల్పించిన ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. పైన తెలిపిన తేదీలల 3 రోజుల పాటు ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్‌లను ఆర్‌ఓ కార్యాలయానికి వచ్చి తమ ఓటు వినియోగించుకోవాలని, ఈ మూడు రోజులలో ఓటు వినియోగించుకోకపోతే వారి ఓటు హక్కును కోల్పోతారని ఆయన అన్నారు. పైన తెలిపిన తేదీలలో విధిగా పోస్టల్ బ్యాలెట్‌లు కలిగిన వారు తప్పక వచ్చి వారి వారి ఓటును వినియోగించుకోవాలని ఆర్‌ఓ తెలిపారు. అదే విధంగా సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 5 మండలాల్లో దివ్యాంగులు మరియు వృద్ధులు 710 మంది ఉన్నారని వీరందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఇబ్బందులు పడతారనే దృష్ట్యా ఎన్నికల కమిషన్ హోమ్ ఓటింగ్ ప్రక్రియను ఈ ఏడాది నుండి నూతనంగా ప్రవేశ పెట్టారు. దీనిలో భాగంగా పైన గుర్తించిన ఓటర్లు ఆయా మండలాల్లోని ఏర్పాటు చేసిన ప్రత్యేక మొబైల్ టీమ్ ఓటరు ఇంటికి వెళ్లి స్వయంగా వారి ద్వారా ఓటు ప్రక్రియను ఏర్పాటు చేయనున్నారు. ఈ అవకాశం మంగళ, బుధ వారాలలో వికలాంగులు, వృద్ధులు మీ ఇంటికి వచ్చే మొబైల్‌పోల్ టీమ్స్ కు సహకరించి మీ యొక్క ఓటును వినియోగించుకోవాలని వృద్ధులను, వికలాంగులకు సూచించారు.

### నేటి నుండి రెండవ విడత పోలింగ్ సిబ్బందికి శిక్షణ :



ఈనెల 30వ తేదీన జరగనున్న ఎన్నికల దృష్ట్యా పోలింగ్ సిబ్బందికి ఎన్నికల నిర్వహణ పట్ల సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాలలో మంగళ, బుధ వారాలు రెండు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక్ చక్రవర్తి సోమవారం తెలిపారు. ఈ శిక్షణ ఉదయం 9. గంటల నుండి సాయంత్రం 5. గంటల వరకు జరిగే శిక్షణకు పీవోలు మరియు ఏపీవోలకు ఐదుగురు ట్యూటర్స్ చే మొత్తం 600 మందికి ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఎన్నికల అధికారి అశోక్ చక్రవర్తి తెలిపారు.

# ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

*సత్తుపల్లి, నవంబర్ 20, (ప్రభాతవార్త):*



సత్తుపల్లి జలగం వెంగళరావు డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా వారం రోజుల పాటు వారోత్సవాలు నిర్వహించారు. ఈ వారోత్సవాల్లో విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తక ప్రదర్శన, వివిధ విభాగాలలో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో వ్యాసరచన, క్విజ్, వకృత్వ పోటీలు, డ్రాయింగ్, పోస్టల్ ప్రదర్శన తదితర కార్యక్రమాలు కళాశాల ప్రిన్సిపల్ డా. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు సోమవారం జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఆయన గ్రంథాలయం ఓ పుస్తక ఆలయమని ఈ డిజటల్ యుగంలో పుస్తక పఠన అభిలాషను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రిన్సిపల్ విజయ్ కుమార్ విద్యార్థినీ, విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా క్విజ్ పోటీలో గెలుపొందిన విద్యార్థులు, పి. విస్మాక్, కె. హర్షవర్ధన్ (బిఎ ద్వితీయ), టి. ప్రభాష్, కె. సుధాకర్, ఎం. యేసుబాబు ( బిజెడ్సి మొదటి సంవత్సరం), డ్రాయింగ్‌లో ఎస్. అనూష, బి. చందు (బిఎ), వ్యాస రచనలో కె. భాను ప్రకాష్, టి. వంశీ, కె. సూరజ్, కె. పూజిత, వకృత్వ పోటీలో ఎస్. నాగలక్ష్మీ, ఐ.నిఖితలకు ప్రిన్సిపల్ విజయ్ కుమార్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ కమిటీ కన్వీనర్ షేక్. పీర్ సాహెబ్, కమిటీ సభ్యులు ఎస్. రాంబాబు, కె. రాజ్యలక్ష్మీ, సుభాషిణి, మధు, వైస్ ప్రిన్సిపల్ వీరన్న, అకాడమిక్ కో ఆర్డినేటర్ రాంబాబు, ఎస్. బంగారి, ఆంజనేయులు పాల్గొన్నారు.

# శ్రీ కాశ్మీర మహాక్షేత్ర శివాలయంలో ప్రత్యేక పూజలు



*కల్లూరు, నవంబర్ 20, (ప్రభాతవార్త*





కార్తీక మాసం పురస్కరించుకుని శ్రీ కాశ్మీర మహాక్షేత్ర శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అభిషేకాలు చేయించుకుని దీపారాధన కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు రెండు వేల మంది భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. తెల్లవారుజామున మూడు గంటల నుండి ఉదయం గం. 9.00ల దాకా అభిషేకాలు నిర్వహించారు. శివాలయం ఛైర్మన్ శివ దంపతులు ఎస్‌విడి. ప్రసాద్, పెద్దబ్బాయి, నారాయణరావు, కాకిత రామారావు, షుగర్ ఫ్యాక్టరీ రఘునాథబాబు దంపతులు హాజరయ్యారు. పుల్లయ్య బంజర శివాలయ ప్రధాన అర్చకులు సురేష్ శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.




## సిసి కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోండి

### - కార్యదర్శి ప్రసాద్‌రావు, బయ్యర్ పొట్టి శ్రీనివాస్ విజ్ఞప్తి





*తల్లాడ, నవంబర్ 20, (ప్రభాతవార్త*

రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సిసి కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వైరా మార్కెట్ కమిటీ కార్యదర్శి ఆర్. ప్రసాద్‌రావు, బయ్యర్ పొట్టి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక జిన్నింగ్ మిల్లులో సిసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం తొలిసారిగా జిన్నింగ్ మిల్లుకు పత్తి తీసుకొచ్చిన రైతును సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతు పండించిన పత్తిని నేరుగా తీసుకుని సిసి కేంద్రానికి తీసుకుని వస్తే ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర లభిస్తుందని, కల్తీలు తెస్తే రేటు తగ్గుతుందని తద్వారా రైతు నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. రైతు పత్తిని తీసుకొచ్చే ముందు ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్‌పుస్తకం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ గీతాబాయి, సిబ్బంది ప్రభుదాసు, బీరయ్య, పాషా తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో టిడిపి సంబరాలు



*తల్లాడ, నవంబర్ 20, (ప్రభాతవార్త*

చంద్రబాబు నాయుడుకు హైకోర్టు నిరవధికంగా బెయిల్ మంజూరు చేయడంతో టిడిపి నాయకులు తల్లాడలో బాణాసంచా కాల్చి, సంబరాలు జరుపుకున్నారు. స్థానిక మట్టమ్మ హోటల్ సమీపంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కేతినేని హరిశ్చంద్ర, మండల టిడిపి అధ్యక్షుడు కూచిపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి చంద్రబాబుకు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సరికొండ శ్రీనివాసరాజు, కొమ్మినేని రాము, కోడూరి రాము, నున్నా రామారావు, కొమ్మినేని సత్యనారాయణ, హరి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప నామ స్మరణతో మారుమ్రోగిన నూతనకల్

*తల్లాడ, నవంబర్ 20, (ప్రభాతవార్త*



కార్తీక మాసం సందర్భంగా మండల పరిధిలోని నూతన కల్ గ్రామం లోని రామాలయం సోమ వారం అయ్యప్ప నామ స్మరణతో మారు మ్రోగింది. ఇరుముడి మహోత్సవం సందర్భంగా కర్నాటి ప్రభాకర్ గురుస్వామి ఆధ్వర్యంలో గణేష్ గురుస్వామిచే ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భక్తులకు తీర్థ, అన్నదాన ప్రసాదాలను ఏర్పాటుచేశారు.

## ఈ నెల 23,24,25 తేదీలలో పోలింగ్ సిబ్బందికి రెండో విడత శిక్షణ



**భువనగిరి, ప్రభాతవార్త :** ఈ నెల 23,24,25 తేదీలలో పోలింగ్ సిబ్బందికి రెండవ విడత శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, పోలింగ్ ఆఫీసర్లకు భువనగిరి నియోజకవర్గం సంబంధించి వెన్నెల కాలేజీలో, ఆలేరు నియోజకవర్గం సంబంధించి రాయగిరిలోని విద్యాజ్యోతి హై స్కూల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడుతాయని ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. భువనగిరి నియోజకవర్గంకు సంబంధించి 1,239 మందికి, ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి 1,512 మంది పోలింగ్ అధికారులకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది శిక్షణా కేంద్రాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

## గాధరి కిషోర్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ ప్రచారం

**మోత్కూర్ ప్రభాతవార్త:** మోత్కూర్ మండలం పనకబండ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు ఏ విధంగా చేరుతున్నవి అని తెలుసుకొని, బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో గురించి క్షుణ్ణంగా వివరించి నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజ సమస్యలపై గడపగడపకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేసిన పనులు తెలియజేస్తూ మూడవసారి కారు గుర్తుకు ఓటు వేసి కిషోర్‌ను మూడవ సారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు లోతుకుంట స్వామి, సర్పంచ్ బత్తిని తిరుమలేష్, సింగల్ విండో డైరెక్టర్ కారపోతుల ముత్యాలు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి బోటిక ధనంజయ్, బిఆర్ఎస్వి మండల కార్యదర్శి పొన్నెబోయిన మచ్చగిరి, బత్తిని మహేష్, పైళ్ల బుచ్చయ్య, ముక్కామల అంజయ్య, పొన్నెబోయిన నరసయ్య, నల్లబోగుల సతీష్, పైళ్ల రమేష్, వల్లందాస్ సత్తయ్య, బత్తిని ప్రభాకర్, పైళ్ల సతీష్, బత్తిని అంజయ్య, లోతుకుంట అజయ్, లోతుకుంట మచ్చగిరి, లోతకుంట అనిల్, లోతుకుంట నరేందర్, వడ్డేపల్లి యాదగిరి, బట్టు నవీన్, బత్తిని మురలి, లోతుకుంట యాదగిరి, ఒర్సు నరేష్, బత్తిని సతీష్, ఏండి దస్తగిరి, బోటిక సురేష్, లోతుకుంట లచ్చయ్య, వడ్డేపల్లి పరశురాములు, గంధమాల కిష్టయ్య, మరుపాక శేఖర్, నల్లబోగుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## నిరంతరం ప్రజల కోసం ఆలోచించే వ్యక్తి గాదరి కిషోర్ కుమార్



**మోత్కూర్ ప్రభాతవార్త:** నియోజకవర్గ ప్రజల కోసం ఆలోచించి ప్రజల మధ్య ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించి వ్యక్తి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు దెబ్బెట్టి శైలజ కోరారు. సోమవారం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించి అనంతరం ప్రసంగించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్న జరిగిన అభివృద్ధి కాకుండా జరగబోయే అభివృద్ధి కోసం మూడోసారి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. మోత్కూర్ మున్సిపాలిటీ తీర్చిదిద్దడమే కాకుండా తుంగతుర్తి నియోజకవర్గ దళితులందరికీ దళిత బంధు ఇప్పిస్తానని కేసీఆర్ మాటిచ్చారని, దళితులందరూ కేసీఆర్ పక్షాన నిలవాలని, కొంతమంది కులాల చిచ్చు పెడుతూ ప్రాంతీయ వాదం చిచ్చు పెడుతూ పార్టీలు మారి ప్రజల ముందుకు వస్తున్న వారిని నమ్మవద్దని వారు కోరారు. కాంగ్రెస్‌ని గెలిపిస్తే కొమ్ములాటలు అభివృద్ధికి నిరోధకాలుగా మారుతారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, మార్కెట్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేశు, మాజీ సర్పంచ్ బబయలు పిచ్చయ్య, భయ్యని రాజు, కూరెళ్ల పరమేశం, బిఆర్ఎస్ యువజన జిల్లా నాయకులు కందుల విక్రాంత్, మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు ఇంద్రజ్యోతి, అనిత, ఉష, మంగ, పుష్ప, నవ్య పాల్గొన్నారు.

## కేటీఆర్ రోడ్ షోకు భారీగా బయలుదేరిన నాయకులు

**తుర్కపల్లి ప్రభాతవార్త:** యాదగిరిగుట్టలో కేటీఆర్ రోడ్ షో సందర్భంగా తుర్కపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, సర్పంచులు పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ, సొక్కుల మోహన్ రెడ్డి, కల్లూరి ప్రభాకర్ రెడ్డి, వెన్నకూచి రామ్మోహన్ శర్మ, నాగారం మహేందర్, ఇమ్మడి మల్లప్ప, రామావత్ మంజుల మహేందర్ నాయక్, పిఏసిఎస్ డైరెక్టర్లు, ఏఎంసి డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భాస్కర్‌రావు హయాంలోనే సమగ్రాభివృద్ధి



**మాడ్గులపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులతో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు నేతృత్వంలో మిర్యాలగూడ నియోజకవర్గం సమగ్రాభివృద్ధి జరిగిందని మాడ్గులపల్లి మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండలాధ్యక్షుడు షేక్ మౌలాలి అన్నారు. సోమవారం మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గెలుపుకోసం మైనార్టీలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాలందరికి గులాబీరంగు జెండా అండగా ఉంటుందని ఈనెల 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటువేసి మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుకు ముఖ్యమంత్రిగా కెసిఆర్‌కు మూడవసారి ఆశీర్వదించి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు షేక్ ఖాసీం, షేక్ ఇమామ్‌అలీ, షేక్ సుబాహానీ, షేక్ జానీ, షేక్ సలీం, షేక్ జరీనాబేగం, ఖాసీంబీ, ఖాదర్‌బీ, జాన్‌బీ, ఉస్సేన్‌బీ, అబ్జల్ తదితరులు పాల్గొన్నారు.




## తాళ్ళగూడెం టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా తెల్లబోయిన



**కామేపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త :** కామేపల్లి మండలం తాళ్ళగూడెం టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా తెల్లబోయిన సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తాళ్ళగూడెం గ్రామంలో ఆదివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల అధ్యక్షుడు అజ్మీరా హరినాయక్, జిల్లా నాయకులు పుచ్చకాయల సత్యనారాయణల ఆధ్వర్యంలో గ్రామ శాఖ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా తెల్లబోయిన సురేష్, ప్రధాన కార్యదర్శి గోకర ఉపేంద్రతో పాటు 10మందితో కూడిన కమిటీని ప్రకటించారు. అనంతరం ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు సురేష్, ఉపేందర్‌లు విలేఖరులతో మాట్లాడుతూ.... తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామ కమిటీకి, నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కార్తీక మాసం ఏకాదశి ఉత్సవాలు



**కామేపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:** శివునికి ప్రీతిపాత్రమైన కార్తీక మాసం ఏకాదశి ఉత్సవాలకు మండల కేంద్రమైన కామేపల్లిలోని బాలా త్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి(శివాలయం) దేవాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబు అయింది. గత ఎనిమిది దశాబ్దాలుగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలను ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు ఆలయాన్ని సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ప్రతి రోజు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, ఈనెల 22న ఆలయంలో శివనామ ఏకాహం, 23న హరేరామ నామ ఏకాహం, 26న పౌర్ణమి ని పురస్కరించుకుని సహస్ర 1008 దీపాలంకరణ నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులుకావాలని ఆలయ కమిటీ చైర్మెన్ గొట్టుపర్తి శివాజీ సోమవారం కోరారు.

## కందాళకే ఎరుకుల సంఘం మద్దతు



**ఖమ్మం రూరల్, నవంబర్ 20, ప్రభాతవార్త:** ఎరుకల సంఘం సంపూర్ణ మద్దతు పాలేరు బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డికే ప్రకటిస్తున్నట్టు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూతాడి రాములు, మాజీ ఎమ్మెల్యే కుర్రా సత్యనారాయణ, తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకుడు పాలకుర్తి కృష్ణ ప్రకటించారు. రూరల్ మండలంలోని సాయిగణేష్ నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు తమ నిర్ణయం ప్రకటించారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి ఎరుకుల కులస్తుడు తమమద్దతు బిఆర్ఎస్‌కు ప్రకటిస్తున్నట్లు సంఘం నాయకులు వెల్లడించారు.

# ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి

- ఎన్నికల శిక్షణా కార్యక్రమాలకు గైర్హాజరైనవారికి షోకాజ్ నోటీసులు
- కలెక్టర్ ప్రియాంక ఆల



**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 20 - ప్రభాతవార్త:**

ఎన్నికల విధులను నిర్వహించే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సేవలను వినియోగించుకోవాలనని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. సోమవారం ఐడీఓసీలోని మినీ సమావేశ మందిరంలో ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ సేవల వినియోగానికి మార్కెటింగ్ అధికారిని నోడల్ అధికారిగా నియమించామన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి జిల్లా నుంచి 2,586 మంది ఇతర జిల్లాల నుంచి మన జిల్లాలో ఓటు వినియోగానికి 4,985మంది ఫాం 12ను సమర్పించారన్నారు. జిల్లా నుంచి 36 నియోజకవర్గాలకు పోస్టల్ బ్యాలెట్‌లను పంపిస్తున్నందున పర్యవేక్షణకు ప్రత్యేకాధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు.

-గతనెలలో పీవో, ఏపీవోలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమాలకు గైర్హాజరైనవారికి షోకాజ్ నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలన్నారు. ఎన్నిల విధులకు ఎటువంటి మినహాయింపు ఉండదని, ఎన్నికల సంఘం నియామవళి ప్రకారం చర్యలుంటాయన్నారు. 512 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌కు విద్యుత్, అంతర్జాల సేవలను ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించిన 228 పోలింగ్ కేంద్రాల లోపల, ఆవరణలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ, నిర్వహణ, ఓట్ల లెక్కింపులో వినియోగించే యాప్‌లపై అవగాహనను కల్పించాలన్నారు. పోలింగ్ తక్కువగా నమోదవుతున్న ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచడానికి అదనపు చర్యలు చేపట్టాలన్నారు. సూక్ష్మ పరిశీలకులకు ఎల్డీయంను నివేదికలకు డీఆర్‌వో, ఇళ్లవద్ద ఓటింగ్‌కు జడ్పీ సీఈవో ఇంఛార్జులుగా వ్యవహారిస్తారన్నారు.

సూక్ష్మ పరిశీలకుల శిక్షణా కార్యక్రమాలకు షెడ్యూల్ రూపొందించాలని ఎల్డీయంకు సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాల పరిశీలించి నివేదికలను అందించాలని జడ్పీ సీఈవోకు సూచించారు. ఓటుహక్కు వినియోగానికి కేంద్రాలకు వచ్చే దివ్యాంగులు, వయోవృద్ధులకు ఉచిత రవాణాకు ఏర్పాట్లు చేయాలని నోడల్ అధికారి లెనీనాకు సూచించారు.

-ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై ఫిర్యాదుకు సీవిజిల్ యాప్‌పై పౌరులకు అవగాహనను కల్పించాలన్నారు. జిల్లాలో 142కేసుల్లో రూ. 2కోట్ల 85లక్షల 85వేల నగదును సీజ్ చేశామని, వీటిల్లో 122 కేసుల్లో రూ. 2కోట్ల24లక్షల 23వేలను జిల్లా గ్రీవెన్స్ కమిటీ విడుదల చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) మధుసూదన్‌రాజు, డీసీవో వెంకటేశ్వర్లు, డీఆర్‌వో రవీంద్రనాథ్, జడ్పీ సీఈవో విద్యాలత, ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి, డీఈవో వెంకటేశ్వరాచారి, మార్కెటింగ్ అధికారి అలీం, పౌరసరఫరాల డీఎం త్రినాథ్, డీఎస్ఓ రుక్మిణి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, యువజన, క్రీడల అధికారి పరంధామరెడ్డి, వ్యవసాయ అధికారి అభిమన్యుడు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు ఈవీఎంల ర్యాండమైజేషన్ పరిశీలన

జిల్లాకు అదనంగా కేటాయించిన 160 ఈవీఎంల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల పరిశీలించారు. ఈవీఎంలను బ్యాలెట్ యూనిట్ల గోదాంలో భద్రపరిచినట్లు తెలిపారు. కలెక్టర్ సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి, రిజిస్టర్‌లో సంతకం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ నుంచి సంతోష్‌కుమార్, బీఆర్ఎస్ ఎండీ రజాక్, ఎన్నికల పరిశీలకులు దారా ప్రసాద్, ఎలక్షన్ సెల్ ఉద్యోగి నవీన్ పాల్గొన్నారు.




# వైకుంఠ ఏకాదశికి విస్తృత ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ ప్రియాంక ఆల

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 20 - ప్రభాతవార్త:**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా భద్రాచలం సీతారాములను సందర్శించుకోడానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో సమావేశమందిరంలో ఈనెల 22, 23తేదీల్లో నిర్వహిస్తున్న ముక్కోటి మహోత్సవాలపై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతు భక్తుల మన్ననలను పొందేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. భద్రాచలం ఆర్డీవో ఏర్పాట్లను పర్యవేక్షించాలని, పోలీసుశాఖ బందోబస్తును కల్పించాలన్నారు. హోటల్స్, లాడ్జీ యజమానులతో సమావేశం నిర్వహించి ధరలను నిర్ణయించాలని డీఎస్‌వోకు సూచించారు. ఆలయ పరిసరాల్లో సీసీటీవీలు ఏర్పాటు చేయాలి, భద్రాచలం, దుమ్ముగూడెం, కరకట్ట, వంతెనలపై విద్యుత్‌దీపాలంకరణ చేయాలన్నారు. వేడుకల వీక్షణకు డిజిటల్ తెరలను ఏర్పాటు చేయాలన్నారు. హంస వాహన సామర్థ్యాలను పరిశీలించి నివేదికను సమర్పించాలని ఇరిగేషన్ ఈఈని ఆదేశించారు. భక్తులు గోదావరిలోకి వెళ్ళకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసి నివేదికను అందించాలని ఆహార తనిఖీ, పౌరసరఫరాల అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకు ప్రాంతాలను జోన్లుగా విభజించి, పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలన్నారు. విద్యుత్, మౌలికసదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలని, బస్సులు, రైల్వేల సమాచారం, దర్శనీయ స్థలాల వివరాలను తెలియజేయడానికి సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయాలని డీపీఆర్‌వోను ఆదేశించారు. భక్తుల వాహనాల రద్దీకి తగినట్లుగా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలన్నారు. సబ్‌కలెక్టర్, ఏఎస్పీ కార్యాలయాల్లో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేయాలని, అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. అంబులెన్స్‌లను అవసరాలకు తగినట్లుగా ఉంచాలన్నారు. మహోత్సవ తేదీల్లో మద్యం, మంసాహారాల విక్రయాలను నిలిపివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్‌రాజు, డీఆర్‌వో రవీంద్రనాథ్, దేవస్థానం ఈవో రమాదేవి, డీపీవో రమాకాంత్, డీసీవో వెంకటేశ్వర్లు, ఆర్‌అండ్‌బీ ఈఈలు భీంలా, వెంకటేశ్వరరావు, వైద్యాధికారి శిరీష తదితరులు పాల్గొన్నారు.



# భీమవరంలో ఘనంగా భద్రాద్రి రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చురల్, ప్రభాతవార్త :**

భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని గోట్లపాడు గ్రామంలో ఘనంగా జరిగింది. భద్రాచలం నుండి శ్రీరామప్రచార రథం సోమవారం అక్కడకు చేరుకుని భక్తుల నడుమ శ్రీస్వామి వారి కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. ముందుగా శ్రీరామప్రచార రథానికి రామభక్తులు నీరాజనం పలికారు. ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణమండపంలో శ్రీసీతారాములను ఆశీనులను చేసి కళ్యాణ తంతును ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ప్రాశస్త్యాన్ని కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు వివరించారు. ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, యోక్త్రధారణ, శుభ ముహూర్తం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు, వేదాశీర్వచనంతో కళ్యాణ తంతు ముగిసింది. ఈ సందర్భంగా వందలాది మంది భక్తజనం శ్రీస్వామి వారి కళ్యాణాన్ని కన్నులారా వీక్షించి తరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, అర్చకస్వాములు పాల్గొన్నారు.

# మధిరలో నేడు సిఎం ప్రజా ఆశీర్వాద సభ



-విజయవంతం చేయాలని నామా, లింగాల, కొండబాల పిలుపు

**మధిర, నవంబర్20ప్రభాతవార్త**

శాసనసభ ఎన్నికల ప్రచారం లోబాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు మంగళవారం మధిరలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాదసభలో పాల్గొననున్నారు. ఈమేరకు మధిర మండల పరిధిలోని ఆత్కూరు గ్రామశివారు ప్రాంతంలో ఏర్పాటుచేసిన సభావేధిక, హెలీప్యాడ్ ఏర్పాట్లను ఖమ్మం ఎంపి నామానాగేశ్వరరావు, మధిర బిఆర్ఎస్ అభ్యర్థి లింగాలకమల్‌రాజ్, సీడ్స్ కా. ఛైర్మన్ కొండబాలకోటేశ్వరరావు సోమవారం పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో తొమ్మిదిన్న రేళ్ళకాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ నేతృత్వంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ఆసరా ఫింఛన్లు, రైతుబంధు, దళితబంధు, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ వంటి సంక్షేమ పథకాలు మరింత చేరువ చేసే విధంగా మ్యానిఫెస్టోను రూపొందించి అమలుచేయనున్నదన్నారు. రాష్ట్రంలో ప్రజలు సంక్షేమాన్ని అందిస్తున్న కెసిఆర్ ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తున్నారని, ప్రస్తుత ఎన్నికల్లో మరోమారు ఆయనను సిఎం కానున్నారన్నారు. మధిర సమగ్రాభివృద్ధికి ఈ ప్రాంతంలో ప్రజలతో మమేకమై సంక్షేమపథకాలను ప్రజలకు అందించడంలో బాద్యతాయుతంగా పనిచేస్తూ అన్నివేళల్లో నేనున్నానన్న ధీమాను కల్పిస్తున్న అభ్యర్థి లింగాలకమల్‌రాజ్‌ను గెలిపించాలన్న ప్రజల ఆలోచనలను మరింత బలం చేకూర్చేవిధంగా సిఎం కెసిఆర్ మధిరలో ప్రజా ఆశీర్వాదసభ ద్వారా ప్రజలతో మాట్లాడనున్నారన్నారు. ఈ సభను విజయవంతం చేయాలని వారు ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో డిసిసిబి వైస్‌ఛైర్మన్ దొండపాట వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే బండారు అంజన్‌రాజు, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు చింతనిప్పు కృష్ణ చైతన్య, రంగిశెట్టి కోటేశ్వరరావు, మొండితోక జయాకర్, రావూరి శ్రీను, అరిగె శ్రీను, చిత్తారునాగేశ్వరరావు తదితరులున్నారు.

# ఈ నెల 22న హోమ్ ఓటింగ్ ప్రక్రియ చేపట్టాలి

-పినపాక నియోజకవర్గం ఆర్వో, భద్రాచలం పీవో ప్రతీక్‌జైన్

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 20ః**



ఈ నెల 22 నుంచి పినపాక నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం వారి సూచనల ప్రకారం దివ్యాంగుల(పీడబ్లూడీ), 80 సంవత్సరాల వయస్సుపైన కలిగిన వారి కోసం హోమ్ ఓటింగ్ ప్రక్రియ చేపట్టాలని పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో హోమ్ ఓటింగ్ పోస్టల్ బ్యాలెట్ సిబ్బంది, పీఎల్‌వో, రూట్, పోలీస్, సెక్టోరల్ అధికారులు, ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, వీడియో గ్రాఫర్స్‌తో ప్రత్యేకంగా హోమ్ ఓటింగ్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 22న పినపాక నియోజకవర్గంలో దివ్యాంగుల(పీడబ్లూడీ), 80 సంవత్సరాల వయస్సుపైన కలిగిన హోమ్ ఓటింగ్ దరఖాస్తులు చేసుకున్న వారి ఇంటి వద్దకు వెళ్లి హోమ్ ఓటింగ్ ప్రక్రియ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో రాఘవరెడ్డి, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు